# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 09 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 211 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799



TELANGANA RISING

ప్రజా పాలన

ప్రజా విజయోత్సవాలు



## జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం...





# తెలంగాణ తల్లి

ప్రారంభకులు :

గౌరవ ముఖ్యమంత్రివర్యులు

శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు

తేదీ : 09 డిసెంబర్, 2024

సమయం : సాయంత్రం 6 : 05 గం.లకు,

స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# సంపాదకీయం

## కాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా భిన్నం

సార్వత్రిక ఎన్నికల్లో వంద స్థానాలు గెలిచి ఉత్తరాదిలో కొద్దిగా పుంజుకున్నట్టు కనిపించిన కాంగ్రెస్ కు మళ్లీ దెబ్బ మీద దెబ్బ. ఎంత బలంగా జనంలోకి వెళ్లినా బీజేపీ ముందు నిలువ లేకపోతోంది. ఆ పార్టీ విజయ పరంపరను అడ్డుకోవటంలో ఘోరంగా విఫలమవుతోంది. గెలిచిన రాష్ట్రాల్లోనే బీజేపీ మళ్లీ మళ్లీ గెలుస్తోంది. పైగా, గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్లు సాధిస్తోంది? ఇటీవలి హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఇందుకు మంచి ఉదాహరణలు. అంతకు ముందు మధ్యప్రదేశ్. కాంగ్రెస్ గెలుస్తుంది అనుకున్న చోటల్లా ఓటమి పాలవుతోంది. ఎక్కడ పొరపాటు జరుగుతోంది? కాంగ్రెస్ ఎప్పటికైనా అధికారం చేజిక్కించుకోగలదా? కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తాజా సమావేశంలో పాల్గొన్నఅందరిలోనూ ఈ ప్రశ్నలే. వారు సాధారణ నేతలు కాదు. ఎంతో అనుభవం ఉన్నవారు. అయినా ఈ వరుస ఓటములకు కారణాలేమిటో వారు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చను చివరకు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై మరో కమిటీని వేయాలని నిర్ణయించి ముగించారు. ఇది చాలా రొటీన్ గా జరిగేదే. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత కమిటీలను నియమించింది. ఈ కమిటీల వల్ల ఏమి జరుగుతుందుతో ఎవరికీ తెలియదు. మరోవైపు, బీజేపీ ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలతో ఎన్నికలు సదా సిద్ధంగా ఉంటుంది. మహారాష్ట్ర ప్రయోగాన్ని దేశమంతటా అమలు చేసేందుకు బీజేపీ ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఈ కసి ఏ కోశానా కని పించదు. కనీసం ఒక ఏడాది ముందైనా మనం ఎన్నికలకు సంసిద్ధం కావాలని అర్థం అవుతోందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నారు. మోడీ ఒక ఎన్నికల ఫలితాలు రాకముందే మరో ఎన్నికలకు సిద్ధమయి ఉంటారని కాంగ్రెస్ నేతలు ఇంకా గ్రహించలేదనే విషయం ఖర్గే మాటల ద్వారా స్పష్టమవుతోంది. భారతీయ జనతా పార్టీ వద్ద ఎప్పుడూ ఒకటికి మించిన వ్యూహాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. ప్రత్యర్థి పార్టీలను బలహీన పరిచేందుకు వ్యూహాలను నిరంతరం అమలు చేస్తూనే ఉంటుంది. వివిద రూపాలలో ఉన్నఆ పార్టీ క్యాడర్ నిరంతరం ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునే పనిలో నిమగ్నమై ఉంటాయి. వీటన్నిటికి తోడు ప్రధాని మోడీ కేంద్రంగా అభివృద్ధి మంత్రాన్ని వివిధ స్థాయిల్లో ఢంకా బజాయి స్తూనే ఉంటాయి ఆ పార్టీ శ్రేణులు. అన్నిటికి మించి పార్టీకి పుష్కలంగా నిధులున్నాయి. వెరసి, గెలిచిన రాష్ట్రాల్లో మళ్లీ గెలిచేందుకు, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రంలో మళ్లీ అధికారం చేజిక్కిం చుకునేందుకు బీజేపీ కసిగా పనిచేస్తుంది. ఇక. కాంగ్రెస్ పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ఆ పార్టీ వరుసగా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి కాని వరుసగా అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఇటీవలి కాలంలో లేవు. 2014లో కాంగ్రెస్ హర్యానలో గెలిచినప్పటికీ 2019 నుంచి ఓడిపోతూనే వస్తోంది. పంజాబ్‌లో అయిదేళ్లు పాలించి ఆప్‌కు అధికారాన్ని అప్పగించింది. అదే బీజేపీ గుజరాత్, హర్యానా వరుసగా మూడుసార్లు గెలిస్తే, అస్సాం, త్రిపుర, గోవా, మణిపూర్, యూపీ, ఉత్తరాఖండ్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో వరుసగా రెండుసార్లు గెలిచింది. కాంగ్రెస్‌తో పోలిస్తే తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు వరుస విజయాలు సాధించాయి. కాంగ్రెస్‌లో ఆ కసి ఎందుకు కనపడడం లేదు?అదానీ, కులగణన, రాజ్యాంగాన్ని కాలరాయడం ప్రజా సమస్యలు కావా? వాటికి అనుకూలంగా ప్రజలు ఎందుకు స్పందించడం లేదు? అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రశ్నించినట్లు తెలిసింది. అదానీని విమర్శించినంత మాత్రాన కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుందని ఎవరైనా అనుకుంటారా? అదానీపై మిత్రపక్షాలలో కూడా ఏకాభిప్రాయం లేదు. కులగణన గురించి ప్రస్తావించినంత మాత్రాన సామాజిక న్యాయం కోసమే కాంగ్రెస్ పుట్టిందని జనం అనుకుంటారా? బీజేపీ దశాబ్దాలుగా ఒకే సిద్దాంతం ఆధారంగా పనిచేస్తే కాంగ్రెస్ ఒక నిర్దిష్ట సిద్దాంతాన్ని దీర్ఘకాలం కొనసాగించలేకపోతోంది. ఓటమి పాలైనపుడు ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకునివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. సంస్థాగతంగా చేయాల్సిన పెను మార్పులను సూచిం చేందుకు గతంలో ఆంటోనీ, అహ్మద్ పటేల్ లాంటి వారితో కమిటీలు వేసినా వారి సూచనలు అమలు అయిన దాఖలాలు లేవు. ముఠాతత్వం, కుమ్ములాటలు కూడా ఒక కారణమని చెప్పిన ఖర్గే పార్టీ అధ్యక్ష స్థానంలో ఉండి వాటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారో ఎవరు చెప్పగలరు? కాంగ్రెస్‌లో యథాతథ పరిస్థితిని ఆకాంక్షించేవారే ఎక్కువ ఉండడం, సమూలంగా మార్పులు చేసేందుకు పార్టీ అగ్రనేతలు సాహసించకపోవడం వల్ల ఆ పార్టీ బీజేపీని ఢీకొనే శక్తిగా ఆవిర్భవించ గలదన్న నమ్మకాలు కలగడం లేదు. అందుకు ప్రధాన కారణం వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న పార్టీలో తుక్కూ, తుప్పూ బాగా పేరుకుపోయి ఉండడం. అంతే కాదు, ఎన్నికలు లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం చాలా స్తబ్దంగా ఉంటుంది. ఆ సమయాన్ని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకున్న దాఖలాలు లేవు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నేతలు జనంలో కనపడతారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న విషయంలో కాంగ్రెస్ చూపే అధారాలను ప్రజలు విశ్వసించేలా చేయనంతవరకూ ఈవీఎంలపై ఎన్ని ఆరోపణలు చేసినా ఫలితం ఉండదు. పోలింగ్ బూత్ స్థాయి ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి అని ఖర్గే ఆలస్యంగానైనా గ్రహించారు. బీజేపీ సిద్దాంతం మంచిదా కాదా అన్నది వేరే చర్చ. ఆ పార్టీ తన సొంత ఓటు బ్యాంకు నిర్మించుకుంటూ, పెంచుకుంటూ పోతోంది. కాంగ్రెస్ పూర్తిగా బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకుపై ఆధారపడుతోంది. తన ఓటు బ్యాంకును తానే స్వంతంగా నిర్మించుకోనంతవరకూ కాంగ్రెస్ భవిష్యత్తు అగమ్యగోచరమే.

### విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో

## అర్ధం కావడం లేదు

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్, కాంగ్రెస్ కలుస్తాయన్నారు.. బీఆర్ఎస్ అవినీతిని బయట పెట్టింది తామేనంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అందరికీ బెయిల్ వచ్చినట్టే కవితకి బెయిల్ వచ్చిందన్నారు.. కోర్టులను కూడా బీజేపీ నడిపిస్తుందా%ౌ% అంటూ ప్రశ్నించారు.. బడుగు బలహీన వర్గాలను సంఘటితం చేసి పోరాడతామన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో పుట్టి ఎదిగారని తెలిపారు. మేము హైడ్రాను వ్యతిరేకించడం లేదని.. ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిన ఇళ్లు కూల్చివేయడమేంటి..? రాత్రికి రాత్రి ఇళ్లు కూల్చేస్తే ఎలా..? అంటూ ప్రశ్నించారు.. ప్రభుత్వం హైడ్రా పేరుతో రియల్టర్ల నుంచి ఆర్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తుందని.. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు కావాలని రేవంత్ అన్నారని.. గుర్తుచేశారు. మూసీ పునరుజ్జీవం చేసి నల్గొండ ప్రజలకు సాగు తాగు నీరు ఇవ్వాలని కిషన్ రెడ్డి కోరారు.. మూసీ ప్రాజెక్టుపై ప్రభుత్వానికి ప్రణాళిక లేదని.. బుల్డోజర్లతో తొక్కేస్తామని సీఎం మాట్లాడుతారా..? అంటూ పేర్కొన్నారు.. ప్రభుత్వం పై కాంట్రాక్టర్లకి విశ్వాసం పోయిందని.. తెలంగాణకు నవోదయ కేంద్రీయ విద్యాలయాలు ఇచ్చామని పేర్కొన్నారు.. టెక్స్‌టైల్ పార్క్ నేషనల్ హైవేలు ఇచ్చామని%ౌ% మూసీకి రిటైనింగ్ వాల్ కట్టండి అంటూ సూచించారు.. కేసీఆర్ భాషను సీఎం రేవంత్ అనుకరిస్తున్నారని.. ప్రత్యర్థి పార్టీలను దీటుగా ఎదుర్కొనేందుకు తమ నాయకులు కఠినంగా మాట్లాడుతున్నారన్నారు..అన్ని అంశాల్లో కేంద్రం రాష్ట్రానికి నిధులు కేటాయిస్తోందని.. కేంద్ర నిధులపై రేవంత్ రెడ్డితో ఎక్కడైనా చర్చకు సిద్ధమన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గుర్తించారన్నారు.. కాంగ్రెస్ బీఆర్ఎస్ ఫ్యామిలీ పార్టీలు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలన్నారు.. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన బీజేపీతేనే సాధ్యమని.. హామీలతో మోసపోయిన ప్రజలతో ఉద్యమం నిర్మిస్తామన్నారు. ఆర్ ఆర్ ట్యాక్స్‌తో తెలంగాణ దోపిడీ జరుగుతుందని.. పార్లమెంట్ ఎన్నికలు హర్యానా, మహరాష్ట్ర ఎన్నికలకు.. ఇక్కడ కలెక్షన్ చేసి కాంగ్రెస్ పంపిందని ఆరోపించారు..మేనిఫెస్టో అమలు కోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు..పార్టీలోనాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండచ్చని.. సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని పార్టీని నడిపిస్తున్నామన్నారు.. నెలలోగా పార్టీకి కొత్త అధ్యక్షుడు వస్తారని.. ఎవరు అధ్యక్షుడైనా అందరం కలిసి పార్టీని బలోపేతం చేస్తామని టీవీ9 కాన్‌క్లేవ్ లో కిషన్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ కుటుంబ అవినీతిపై రేవంత్ చర్యలు తీసుకుంటారనే నమ్మకం లేదని.. కేంద్ర దర్యాప్తు సంస్థలపై సీఎంకి నమ్మకం లేకపోతే.. రాష్ట్ర సంస్థలతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రాన్ని కాంగ్రెస్ బీఆర్ఎస్ భ్రష్టు పట్టించాయని.. హామీలు ఇచ్చే ముందు ఆలోచించుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. అధికారంలోకి వచ్చాక కేంద్రం నిధులు ఇస్తే హామీలు అమలు చేస్తామని మాట మారుస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పు రాలేదని.. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ రెండింతలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తోందన్నారు.. ఆరు గ్యారంటీల అమలుకు వనరుల సమీకరణకు ప్లానింగ్ లేదని.. గాలికి ప్రభుత్వాన్ని నడుపుతున్నారంటూ పేర్కొన్నారు.. ముందున్నది ముసళ్ల పండగ.. రేవంత్ రెడ్డి కాచుకో.. తెలంగాణ ప్రజలు నిలదీస్తారంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహం మార్పు

## మూర్ఖత్వం

మొదటిపేజీ తరువాయి..

వైఫల్యాలను ఎత్తిచూపాలన్నారు. ఫిబ్రవరిలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తామని.. కాంగ్రెస్ సర్కార్ వైఖరి ఎండగడతామని కేసీఆర్ పేర్కొన్నారు.



ఫిబ్రవరి తర్వాత బీఆర్ఎస్ కమిటీలు ఏర్పాటు చేస్తామని.. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, థర్మల్ పవర్‌ప్లాంట్లపై న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన నివేదిక, ఫోన్‌ట్యాపింగ్ లాంటి అంశాలను చర్చకు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఏడాది పాలనలో ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమైందంటూ బీఆర్ఎస్ నేతలు పదే పదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో సభలో ప్రభుత్వాన్ని ఏ రకంగా ఇరుకున పెట్టాలనే విషయంలో బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని, రానున్న రోజుల్లో సర్కార్‌కు ఇంకా ఇబ్బందులు ఎదురవుతాయని వ్యాఖ్యానించినట్లు సమాచారం. గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలను మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని కేసీఆర్ సూచించారు. నిర్బంధ పాలన గురించి సమావేశాల్లో ప్రస్తావించాలని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయమై నిలదీయాలని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పును మూర పు చర్యగా కేసీఆర్ సమావేశంలో అభివర్ణించినట్లు తెలిసింది. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా అన్న ఆయన, సమస్యలు పరిష్కారంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి కానీ మార్పులు చేసుకుంటూ పోతే ఎలా అని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఆవశ్యకత, పరిస్థితులను అందరికీ వివరించాలని, నాడు తెలంగాణ తల్లి విగ్రహం నింపిన స్ఫూర్తి గురించి చెప్పాలని అన్నారు. లగచర్ల రైతులపై దాడులు, భూసేకరణ గురించి నాడు ఫార్మాసిటీ ఎందుకు ప్రతిపాదించింది, పారిశ్రామిక వేత్తలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను వివరించాలని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ, మండలి సమావేశాల్లో, ఎలాంటి వ్యూహం అనుసరించాలి అనేదానిపై%ౌ%బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ మార్గదర్శనం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు చెప్పారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కసారి మాత్రమే అది కూడా ఒక్క రోజు మాత్రమే కేసీఆర్ సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో అసెంబ్లీకి హాజరైన కేసీఆర్.. ఆ రోజు సమావేశం ముగియక ముందే వెళ్లిపోయారు. ఈ సారైనా అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా.. లేదా.. అనేది ఆసక్తికరంగా మారింది. ఒక వేళ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ప్రభుత్వ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందనేది మరింత ఇంట్రస్ట్‌గా మారింది. వారం రోజులు అసెంబ్లీ సమావేశాలకు ప్రభుత్వం సిద్దమవుతోంది. ఇప్పటికే గవర్నర్ దీనికి సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేశారు. ఇప్పటికి వరకు ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలపైన ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

దీంతో పాటు గత ప్రభుత్వం చేసిన అప్పులు.. ఈ ప్రభుత్వం చెల్లిస్తుందా..? వడ్డీ, అసలకు సంబంధించి.. అలానే ఆర్థిక పరమైన ఇబ్బందుల గురించి కూడా సభలో చర్చించే అవకాశం కనిపిస్తుంది. వచ్చే సంక్రాంతి తర్వాత రైతులందరికి రైతు భరోసా వేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన నేపథ్యంలో.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని కూడా అసెంబ్లీ వేదికగా ప్రజల చేరేలా చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. గడిచిన పదేళ్లలో గత ప్రభుత్వం రైతు సంక్షేమం మీద ఎంత ఖర్చు పెట్టిందో దానికి రెట్టింపు కేవలం ఒకే ఏడాదిలోనే ఖర్చు పెట్టింది. ఇవన్ని కూడా గణాంకాలతో సహా అసెంబ్లీ వేదికగా వివరించే అవకాశం ఉంటుంది. మరో పక్క బీఆర్ఎస్ నేతలు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవనున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపైన చర్చించే అవకాశం ఉంది. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ సభ జరుగుతున్న సమయంలో ఒక్కసారి మాత్రమే హాజరయ్యారు. మరి ఈసారైనా అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది.

### తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి

మొదటిపేజీ తరువాయి..

చార్జిషీట్ అంటున్నారని మండిపడ్డారు. అయితే, ఈ చార్జిషీట్ ను విపక్షాలు తమకు ఇచ్చిన రిప్రజెంటేషన్ గా భావిస్తామని అన్నారు. అందులోని అంశాలు ప్రజలకు సంబంధించినవి అయితే వాటిని పరిశీలిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, ఒక్కటే అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తల్లో.... ప్రభుత్వం ఎలా నడుస్తుంది? అంటూ పిల్లి శాపనార్థాలు పెట్టారని వెల్లడించారు. ప్రభుత్వాన్ని కూలగొడతామన్నారని, ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

### ఢిల్లీ సరిహద్దుల్లో శంభు వద్ద ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

రైతులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు రైతులు గాయపడ్డారు. రైతులను నిలువరించేందుకు పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. రైతులు కూడా కదం తొక్కుతుండడంతో పరిస్థితి ఎటు దారితీస్తుందన్న దానిపై ఆందోళన నెలకొంది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన రైతులు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్నారు. కొందరు రైతులు గాయపడిన నేపథ్యంలో, ముందుకు వెళ్లకపోవడమే మంచిదని రైతు సంఘాల నేతలు నిర్ణయించుకున్నారు.

### సిరియా అధ్యక్షుడు అసద్ దుర్మరణం..!

మొదటిపేజీ తరువాయి..

డమాస్కస్ నుంచి బయలుదేరిన కొంతసేపటి ఆ విమానం జాడ లేకుండా పోయింది. దాంతో రెబల్సే దాన్ని కూల్చివేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిరియాలో ప్రభుత్వ, ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుదార్ల కారణంగా గత 15 ఏళ్ల నుంచి రణరంగాన్ని తలపిస్తున్నది. రెండు వైపుల నుంచి భారీ సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. ఒకరిపై ఒకరు బాంబు దాడులు చేసుకుంటుండటంతో పెద్ద సంఖ్యలో అమాయక ప్రజలు కూడా మరణించారు. దేశమంతా రావణకాష్టంలా మారింది. సిరియా రాజధాని డమాస్కస్‌పై రెబల్స్ పట్టుబిగించడంతో అధ్యక్షుడు అసద్ కుటుంబంతో సహా పారిపోయేందుకు



ప్రయత్నించి ప్రమాదం బారిన పడినట్లు తెలుస్తున్నది. సిరియా రాజధాని డమాస్కస్ లోకి తిరుగుబాటుదారులు ప్రవేశించడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచిపెట్టారని అక్కడి అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే, అధ్యక్షుడు ప్రయాణిస్తున్న విమానాన్ని కూల్చివేశారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. లెబనాన్ గగనతలంలో ఈ ఘటన జరిగిందని పలువురు పోస్టులు పెడుతున్నారు. దీనికి సంబంధించి ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్ సైట్లలోని వివరాలను తమ పోస్టులకు జతచేస్తున్నారు. ఈజిప్ట్ కు చెందిన రచయిత ఖలీద్ మహమూద్ చేసిన ట్వీట్ ప్రకారం.. సిరియా అధ్యక్షుడు అసద్ ప్రయాణిస్తున్న ఐఎల్-76 విమానం డమాస్కస్ నుంచి బయలుదేరి లెబనాన్ మీదుగా వెళుతుండగా విమానం ఎత్తు సడెన్ గా పడిపోయింది. లెబనాన్ గగనతలంలో 3,650 మీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న విమానం అకస్మాత్తుగా 1,070 మీటర్ల ఎత్తుకు పడిపోయిందని మహమూద్ చెప్పారు. ఆ తర్వాత విమానం ఆచూకీ రాడార్ కు అందలేదని వివరించారు. విమానం ఎకాఎకిన అంత కిందకు దిగడం, ఆ తర్వాత రాడార్ మీద కనిపించకుండా పోవడంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఐఎల్ -76 ను ఎవరైనా కూల్చేసి ఉంటారని అభిప్రాయపడ్డారు. అసద్ విమానం కూలిందని చెబుతున్న ఏరియా లెబనాన్ పరిధిలో ఉంది. అయితే, ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందుబాటులో లేదు.

## ఓఆర్ఆర్‌పై మరో ప్రత్యేక మార్గం

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగపడుతుందని హెచ్ఎండీఏ భావిస్తోంది. ఒకవైపు గండిపేట జలాశయం, మరోవైపు ఓఆర్ఆర్, అక్కడి నుంచి చూస్తే అద్భుతమైన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కనుచూపు మేరకు కనిపించే ఆకాశ హర్మ్యాలు, వాటి చుట్టూ గేటెడ్ కమ్యూనిటీలు, మధ్యలో 500 ఎకరాల్లో కోకాపేట లేఅవుట్. దీన్ని గతంలో హెచ్ఎండీఏ అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఇదే లేఅవుట్ హైదరాబాద్ మహానగరానికి సరికొత్త హాట్‌స్పాట్‌గా మారింది. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యుత్తమ వసతులతో దీన్ని నిర్మిస్తున్నారు. విశాలమైన అంతర్గత రహదారులు. నగరానికి నలువైపులా వెళ్లేలా అనుసంధానదారులు, తాగునీటి వ్యవస్థ, మురుగునీటి వ్యవస్థ, ఇతర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ హెచ్ఎండీఏ రూ.450 కోట్లు వెచ్చించి నిర్మిస్తోంది. 2023లో ఈ లేఅవుట్‌లో ఎకరం రూ100 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. స్థిరాస్తి మార్కెట్‌లో ఇదొక సంచలనంగా మారింది. ఇప్పటికే చాలా వరకు లేఅవుట్ సిద్ధంకాగా, ఇందులో ప్రముఖ స్థిరాస్తి సంస్థలు నిర్మాణాలను ప్రారంభించగా, కొన్ని వాణిజ్య భవనాల సముదాయాల నిర్మాణాలు కొలిక్కి వచ్చాయి. అత్యంత ఎత్తుతో కూడిన 56 అంతస్తుల భవనాలకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు, ప్రముఖ సంస్థలు, వాణిజ్య సంస్థలు ఇక్కడ నిర్మాణాలను చేపట్టాయి. భవిష్యత్తులో ఈ లేఅవుట్ ప్రాంతం అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంగా మారనుంది. నగరం నలువైపులా నుంచి ఇక్కడికి వచ్చే వారి



సంఖ్య పాటు ఎయిర్‌పోర్టు, ఇతర ప్రాంతాలతో అనుసంధానం చాలా ముఖ్యమైన పని. అయితే ఇప్పుడు నిర్మించిన ప్రత్యేక మార్గం అందుకు ఉపయోగపడుతుంది. కోకాపేట లేఅవుట్‌లో వివిధ సంస్థలకు కేటాయింపులు, విక్రయించడం చేయగా ఇంకా 24 ఎకరాల భూమి మిగిలిపోయింది. గతంలో ఎలాంటి వసతులు లేని సమయంలోనే 45.33 ఎకరాలు వేలం వేస్తే ప్రభుత్వానికి రూ.3,319 కోట్లు ఆదాయం రాగా, ఎకరా సరాసరి రూ.73.25 కోట్లు పలికింది అప్పుడు. ఇప్పుడు అన్ని వసతులు ఉండటంతో ఈ 24 ఎకరాల భూమి ఎంత ధర పలుకుతుందో చూడాలి. ఈసారి భారీ మొత్తం రావడం ఖాయం అనిపిస్తోందని ఓ అధికారి తెలిపారు. ఇప్పటికే ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి అధికారులు పంపారు. ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు సర్కారు అనుమతించగానే ప్రక్రియను ప్రారంభించనున్నారు.

### నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మొదటిపేజీ తరువాయి..

విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. ఆ తరువాత నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. 5.45 గంటలకు సచివాలయంలో డ్రోన్ షో , 6.05గంటలకు బాణసంచా కార్యక్రం నిర్వహించనున్నారు. 6.10 గంటలకు ముఖ్యమంత్రి కల్చరల్ వేదికలో థమన్ మ్యూజికల్ నైట్ వద్దకు చేరుకుని ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించనున్నారు. సాయంత్రం 5 – 9గంటలవరకు నెక్లెస్ రోడ్ లో ఈ కార్యక్రమాలు సాగనున్నాయి. అందరికీ ఉచిత ప్రవేశం కల్పించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కచేరీ – శ్రీ ఎస్ తమన్, ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ ఏర్పాటుచేయనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో రాజీవ్ విగ్రహం వద్ద తీఎస్ఎస్ కళాకారులు వద్దే శంకర్ ఆధ్వర్యంలో పాటల కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే ఒడిస్సీ – సుదీప్త పాండా అండ్ టీమ్ , ఫ్యూజన్ – అర్జా వర్షిణి అండ్ టీమ్ పాల్గొని పాటలు పాడనున్నారు. ఈ కార్యక్రమానికి జనార్ధన్ కేసమోని మాజిక్ అందించనున్నారు. ఎం.అశోక్ అండ్ టీమ్ ఆధ్వర్యంలో ఒగ్గు డోలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకోనున్నాయి.

ప్రజాపాలన– ప్రజా విజయోత్స వాల ముగింపు వేడుకలను డి సెంబర్ 7 (శనివారం)నుండి నేటివరకుఘనంగా నిర్వ హించాలని రాష్ట్ర ప్రభుత్వం ని ర్ణయించిన విషయం విదితమే. ఈ వేడుకలలో ప్రజలు కూడా పాలు పంచుకుని సంబరాలు జరుపుకునే విధంగా కార్యక్రమాల రూప కల్పన చేశారు.

## ట్యాంక్‌బండ్ వద్ద ఆకట్టుకున్న ఎయిర్ షో

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీం హుస్సేన్ సాగర్ పైనుండి ఎయిర్ షో నిర్వహించింది. 9 విమానాలు ఎయిర్ షోలో పాల్గొనగా, ఆ అద్భుత విన్యాసాలను ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షించారు. అసలే ఆదివారం సెలవు దినం కావడంతో ట్యాంకు బండి పరిసరాలు జనసంద్రంతో నిండిపోయాయి. త్రివర్ణ పతాకం కలర్ లో ప్రదర్శనలు సాగగా, ప్రజలు జయహో అంటూ నినదించారు. ట్యాంక్ బండ్ వద్ద ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎయిర్ షోను సీఎం రేవంత్ రెడ్డి



వీక్షించారు. సీఎం తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎయిర్ షో వీక్షణకు వచ్చిన ప్రజలు సీఎం ను చూసి, సీఎం సార్ థ్యాంక్యూ సార్ అంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా ఎయిర్ షో లో పాల్గొంటున్న సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీంను సీఎం అభినందించారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాదిపాలనపై ప్రజలు మాట్లాడుతూ.. కేవలం ఏడాది కాలంలో ఎన్నో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, పలు ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో తాము పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, అలాగే దేశభక్తిని చాటి చెబుతూ ప్రత్యేకంగా ఎయిర్ షో ఏర్పాటు చేయడం యావత్ దేశం గర్వించదగ్గ విషయమన్నారు. అంతేకాకుండా సచివాలయంలో ఏర్పాటు చేస్తున్న తెలుగు తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని, ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూసే వైఖరిని రాజకీయ పార్టీలు మానుకోవాలని ప్రజలు హితవు పలికారు. ఎయిర్ షో సందర్భంగా చిన్నా, పెద్ద తేడా లేకుండా రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో ట్యాంక్ బండ్ వద్దకు చేరుకున్నారు.

### నేడు తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టు పార్టీ

మొదటిపేజీ తరువాయి..

పాశవిక హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన తన పేరుతో మీడియాకు శుక్రవారం లేఖను విడుదల చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 9వ తేదీన తెలంగాణలో బంద్ పాటించాలని పిలుపుని చ్చారు. నవంబర్ 30న చెల్పాక పంచాయతీలోని ఓ వలస ఆదివాసీ గ్రామం లో ఏడుగురు సాయుధుల ను అధీనంలోకి తీసుకుని దగ్గరి నుంచి అతి కిరాత కంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేస్తారు. ద్రోహి ఇచ్చిన సమాచారం తో డిసెంబర్ 1వ తేదీన ములుగు జిల్లా. ఏటూర్ నాగారం మండలం, చెల్పాక గ్రామ పంచాయితీ అడవుల్లో పోల్ కమ్మ వాగు వద్ద తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు ఏడుగురి విప్లవకారులకు విషమిచ్చి అతి కిరాతంగా చంపారు. నవంబర్ 30వ తేదీ సాయంత్రం ఏడుగురితో వున్న మా దళం చల్పాక పంచాయితీలో ఉన్న వలస ఆదివాసీ గ్రామాన్ని కలిసి నమ్మిన వ్యక్తికి తినడానికి భోజనాలు ఏర్పాటు చేయ మని చెప్పారు. ముందుగా నే పోలీసులకు అప్రోవర్‌గా మారిన ఇన్ఫార్మర్ ద్వారా భోజనంలో విషం ఇచ్చి స్పృహం కోల్పోయే లాగా చేశారు. స్పృహా కోల్పోయిన కామ్రేడ్స్‌ను పట్టుకుని చిత్రహింసలు పెట్టి తెల్లవారుజామున 4 గంటలకు అతి సమీపం నుండి కాల్చి చంపారు. శత్రువు మోస పూరిత పథకంలో చిక్కి అమూల్య మైన కామ్రేడ్స్ కురుసం మంగు అలియాస్ పాపన్న, బద్రు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు, కోటి,తో పాటు... జెఎండబ్యూపీ డివిజన్ కమిటీ సభ్యుడు ముచాకీ అందాల్ అలియాస్ కరుణాకర్ ఇల్లెందు– నర్సంపేట్ ఏరియా కమిటీ సభ్యుడు ముచాకీ బూమే అలియాస్ జమున ఏరి యా కమిటీ సభ్యురాలు పూనెం చోటు అలియాస్ కిషోర్...రీజినల్ కంపెనీ – 2 మొదటి ప్లటూన్ పార్టీ కమిటి సభ్యుడు,కర్తం కామాల్ రీజినల్ కంపెనీ–2లోని రెండవ ప్లటూన్ నభ్య డు,కామ్రేడ్ జైసింగ్ ఏటూర్ నాగారం–మహదేవ్ పూర్ ఏరియా దళం నభ్యుడు)లు ప్రాణాలర్పించారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరకులకు పేరు పేరున తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుంది'అన్నారు.

# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 09 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 211 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఢిల్లీ సరిహద్దుల్లో శంభు వద్ద ఉద్రిక్తతలు

**రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు**

పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని కోరుతూ పంజాబ్ రైతులు తలపెట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం గత కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. ఆదివారం కూడా ఢిల్లీ సరిహద్దుల్లో శంభు వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ముందుకు చొచ్చుకువస్తున్న రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులకు,

మిగతా1 2లో..

## తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి

**మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది పాలనను విమర్శిస్తూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చార్జిషీట్ విడుదల చేయడం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే తమను విమర్శిస్తున్నారని, ఇప్పుడు ఏడాది పూర్తి కాగానే

మిగతా 2లో..

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

- సమావేశాలు రసవత్తరంగా సాగే అవకాశం
- రుణమాఫీ, హైడ్రా, మూసీ ప్రక్షాళనలపై చర్చ జరిగే అవకాశం
- ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షం సనద్ధం



నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన నేపథ్యంలో.. ఈ అసెంబ్లీ సమావేశాలు రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన, రుణమాఫీ, హైడ్రా, మూసీ ప్రక్షాళణ, రైతు భరోసా వంటి కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇక ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షం.. గురుకుల పాఠశాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు, లగచర్ల ఘటన, రైతు భరోసా, బోనస్ వంటి అంశాలపై చర్చకు పట్టుపట్టే అవకాశం కనిపిస్తోంది. మిగతా 2లో..

# రాష్ట్రంలోకి మరో భారీ పెట్టుబడి

- లెన్స్‌కార్ట్ రూ.1500 కోట్ల పెట్టుబడి
- హైదరాబాద్‌లో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్
- దేశంలోనే అతిపెద్ద యూనిట్ ఏర్పాటు
- సన్ గ్లాసెస్, కూలింగ్ గ్లాసెస్ తయారీ
- వచ్చే నెలలో పనులు ప్రారంభం
- 1600 మందికి ఉపాధి కల్పన
- ప్రభుత్వంతో లెన్స్‌కార్ట్ ఒప్పందం

రాష్ట్రంలోకి మరో భారీ పెట్టుబడి వచ్చింది. మల్టీ నేషనల్ ఐవేర్ కంపెనీ 'లెన్స్‌కార్ట్' హైదరాబాద్‌లో రూ.1500 కోట్లతో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలోనే అతిపెద్ద ఐవేర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను స్థాపించేందుకు ముందుకొచ్చింది. ఈ యూనిట్‌లో సన్ గ్లాసెస్, కూలింగ్ గ్లాసెస్‌ను తయారు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా మొత్తం 1600 మందికి ఉపాధి దక్కనుంది. వచ్చే నెల నుంచి పనులను ప్రారంభించనున్నట్టు లెన్స్ కార్ట్ కంపెనీ తెలిపింది.కాగా లెన్స్‌కార్ట్‌తో కలిపి ఆరు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

మిగతా 12లో..

## టీఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



టీఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. దీని ద్వారా తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన మాట్లాడారు. మీసేవ మొబైల్ యాప్‌ను శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.



# ట్యాంక్‌బండ్ వద్ద ఆకట్టుకున్న ఎయిర్ షో



## ఎయిర్ షోను తిలకించిన ముఖ్యమంత్రి, మంత్రులు

హైదరాబాద్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. 15 సూర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు నగరవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీఎంతో పాటు శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎయిర్ షోను వీక్షించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించి విజయోత్సవ బహిరంగ సభలలో పాల్గొన్నారు. అయితే నిన్నటి నుండి ప్రజా పాలన ప్రజా విజయోత్సవ ప్రత్యేక కార్యక్రమాలను హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం ప్రత్యేక ఎయిర్ షో నిర్వహించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి మిగతా 2లో..

## నేడు తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టు పార్టీ

**అప్రమత్తమైన తెలంగాణ పోలీసులు**

తెలంగాణ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది..ఈ నెల 9న బంద్ పాటించాలంటూ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ లేఖను విడుదల చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక సమీప అడవుల్లోని పోకలమ్మ వాగు దగ్గర జరిగిన

మిగతా 2లో..

## నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- తెలంగాణ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు
- ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఘనంగా సాగుతున్న ప్రజా పాలన విజయోత్సవాలు

హైదరాబాద్ డిసెంబర్ 8, (ప్రజాజ్యోతి)

నేడు తెలంగాణ సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇప్పటికే విగ్రహ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. సాయంత్రం 5.00 గంటలకు సచివాలయంలో తెలంగాణ తల్లి

మిగతా 2లో..



## సిరియా అధ్యక్షుడు అసద్ దుర్మరణం..!

**అధ్యక్షుడు ప్రయాణిస్తున్న విమానాన్ని కూల్చివేత!!?**
**సిరియా రాజధానిలోకి తిరుగుబాటుదారుల ప్రవేశం**
**దేశం విడిచివెళ్ళిన అధ్యక్షుడు బషర్ అల్ అసద్**
**డమాస్కస్ నుంచి బయలుదేరిన కొంతసేపటికే కూల్చివేత!**

సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మరణించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న విమానాన్ని తిరుగుబాటుదారులు కూల్చివేసినట్లు సమాచారం. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ కుటుంబంతో కలిసి రాజధాని

మిగతా 2లో..

## నా నెంబర్ 11..

**రేవంత్ రెడ్డి కేబినెట్‌లో నేను నెంబర్ 2 కాదు.. 3 కాదు**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

రేవంత్ రెడ్డి కేబినెట్‌లో నేను నెంబర్ 2 కాదు.. 3 కాదు.. నా నెంబర్ 11 అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.. గతంలో మంచిశాఖ దక్కిందని మాత్రమే చెప్పానంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది విజయోత్సవంపైమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను డీకే శివకుమార్ అంత సీనియర్ కాదంటూ

మిగతా 12లో..

## విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు

- రేవంత్ పాలనకి పాస్ మార్కులు కూడా ఇచ్చే పరిస్థితి లేదు
- బీఆర్ఎస్ అవినీతిని బయట పెట్టింది బీజేపీనే
- బడుగు బలహీన వర్గాలను సంఘటితం చేసి పోరాడతాం
- కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి



విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు.. రేవంత్ పాలనకి పాస్ మార్కులు కూడా ఇచ్చే పరిస్థితి లేదంటూ కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.. ప్రజలకు ఏమీ చేయకుండా ఉత్సవాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది విజయోత్సవంపైకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదు.. ఎందుకు విజయోత్సవాలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.. దీనిపై కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా ఏం తెలియడం లేదన్నారు.. రేవంత్ రెడ్డి పేదల ఇళ్లు కూల్చి పేరు తెచ్చుకోవాలనుకుంటున్నారని.. 12 నెలల్లో ప్రభుత్వం 12 ఏళ్ల వ్యతిరేకత ఎదుర్కొంటోందన్నారు.. పాలనలో బీఆర్ఎస్‌కి కాంగ్రెస్‌కి తేడా లేదన్నారు. తెలంగాణ ప్రజల బతుకు పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లుందన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ అప్పుల తెలంగాణగా మారిందన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ ఆదాయం తగ్గుతోందని పేర్కొన్నారు..గ్రూప్1 నోటిఫికేషన్ ఏమైంది.. అశోక్ నగర్లో నిరుద్యోగులు ఆందోళన చేస్తే లాఠీచార్జ్ చేశారంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నిర్బంధ పాలన బెదిరింపులు కొనసాగుతున్నాయని.. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ ఫిరాయింపులు ప్రోత్సహిస్తోందన్నారు. రేవంత్ ప్రభుత్వం కూలిపోవాలని బీజేపీ కోరుకోవడం లేదని కిషన్ రెడ్డి స్పష్టంచేశారు.. బీఆర్ఎస్‌తో కలవాల్సిన అవసరం బీజేపీకి లేదని%ా% భవిష్యత్‌లో మిగతా 2లో..

# ఓఆర్ఆర్‌పై మరో ప్రత్యేక మార్గం

## రూ.80 కోట్లతో నిర్మిస్తున్న హెచ్ఎండీఏ



హైటెక్ సిటీ వాసులకు శుభవార్త. కోకాపేట పేరు చెప్పగానే కోట్లకు పడగలేత్తే భూములు, అక్కడే ఓ పెద్ద నియోపొలిస్ లేఅవుట్ ఉంది. దీని నుంచి అవుటర్ రింగ్ రోడ్డుపైకి నేరుగా వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ఓ ప్రత్యేక మార్గం ఏర్పాటు అయింది. ఈ అతిపెద్ద లేఅవుట్ నుంచి ఓఆర్ఆర్‌పైకి వెళ్లేలా నాలుగు వరుసల్లో ప్రత్యేక మార్గం పనులు ఓ కొలిక్కి వచ్చాయి. ఇందుకోసం హెచ్ఎండీఏ దాదాపు రూ.80 కోట్లను వెచ్చిస్తోంది. ఈ మార్గం పొడవు లేఅవుట్ నుంచి దాదాపు 1.27 కిలోమీటర్లు. కోకాపేటతో పాటు చుట్టుపక్కల నుంచి దాదాపు 15-20 లక్షల మంది నిత్యం అవుటర్‌పైకి సులువుగా వెళ్లేలా అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో స్థిరాస్తి మార్కెట్ వృద్ధికి కూడా మిగతా 2లో..

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం

**ప్రజాసమస్యలు, పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి**

- రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది
- నిర్బంధ పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించండి
- ఫిబ్రవరిలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తాం
- కాంగ్రెస్ సర్కార్ వైఖరి ఎండగడతాం
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ
- అసెంబ్లీ సమావేశాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం
- ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు



తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం.. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం నింపిన స్ఫూర్తిని అందరికీ వివరించాలంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (కే చంద్రశేఖర్ రావు) బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.. ప్రజాసమస్యలు, పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందంటూ కేసీఆర్ విమర్శలు గుప్పించారు.. ఆదివారం సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లిలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ అయ్యారు. నేటి నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలపై ప్రధానంగా చర్చించడంతోపాటు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. నిర్బంధ పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని.. అంశాలవారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ కేసీఆర్ సూచించారు. రైతుబంధు ఉద్దేశం, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోఆధారంగా మిగతా 2లో..

## స్వయంభు తిమ్మప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం

గద్వాల డిసెంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలో వెలసిన ఆదిశిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా కుంభాభిషేకం,ప్రతిష్టలు,హోమాలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఆదివారం శివాలయంలో మహాన్యాస పూర్వక మహా





రుద్రాభిషేకం హంపి పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు స్వామిజివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో జరిగిన హోమం కార్యక్రమంలో స్వామివారి చేతుల మీదుగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు దీరేంద్ర దాస్, అలంపూర్ ఆలయ అర్చకులు విక్రాంత శర్మ,బాసర ఆలయ అర్చకులు బాలకృష్ణ, మధుసూదనాచారి,రమేష్, శశాంకదాస్,రవి,పట్వారి అరవిందరావు,బాబురావు, చంద్రశేఖర రావు,వెంకోబారావు, నాగరాజు శర్మ,కైలాసరావు తదితరులుపాల్గొన్నారు.

## పాస్టర్ కుటుంబనికి ఆర్థిక సాయం అందజేత

అలంపూర్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 08:
అలంపూర్ నియోజకవర్గం ఐజా మండలం లింగాపురం గ్రామంలో రెవ,దేవదాస్ పాస్టర్ సేవ చేసేవాడు,కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున మృతి చెందడం జరిగింది.ఇటీ విషయం తెలుసుకున్న ఐజ మండల గ్రామాల పాస్టర్లుమృతిచెందినటువంటి దేవదాస్ కుటుంబానికి పాస్టర్స్ సంఘాల నుండి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చినటువంటి వారు రాయల్ నడిగడ్డ పాస్టర్స్ ఫెలోషిప్



తరుపున 1)13.500 ఎల్కూర్ సంఘం. 2)10.000 మాన్ దొడ్డి సంఘము.3)10000 డాక్టర్ ఏ.జె యేసు 10000 ఇటి కార్యక్రమంలో రెవ.చార్లెస్ రెవ.రవికుమార్ రెవ.శాంతి దాత రెవ.దాన అప్ప.ప్రభు కుమార్ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

## కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):
అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న 21 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. శనివారం తెల్లవారుజామున నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ, మాగనూరు, మక్తల్ , ఊట్కూర్, మరికల్ పరిసర ప్రాంత గ్రామలలో రాయచూరు జిల్లా మల్కాపురం గ్రామానికి చెందిన ఎరుకలి వీరేష్ అనే వ్యక్తి ప్రజల వద్ద రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి కేఏ 36 సి 3067 నెంబర్ గల బొలెరో ట్రాన్స్పోర్ట్ వాహనంలో ప్లాస్టిక్ సంచిలో 21 క్వింటాళ్ల బియ్యాన్ని కర్ణాటకలో



తరలిస్తుండగా మఖ్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ దగ్గర తెల్లవారుజామున మఖ్తల్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా 42 వేల విలువ గల 21 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని అట్టి వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఎన్ఫోర్స్మెంట్ డిటి గురు రాజ్ పంచనామా నిర్వహించి వాహనంలో తరలిస్తున్న బియ్యం పిడిఎస్ రైస్ అని నిర్ధారించి ప్రజల వద్ద తక్కువ ధరకు కొని కర్ణాటక రాష్ట్రానికి దొంగతనంగా తరలించి అధిక ధరకు అమ్ముతున్నాడని ఎన్ఫోర్స్మెంట్ డిటి గురురాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ ఎస్ఐపి భాగ్యలక్ష్మి రెడ్డి తెలియజేశారు.

## ఈనెల 11న ఉచిత కంటి చికిత్స శిబిరం

### -ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ

నాగర్ కర్నూల్, డిసెంబర్ 08ప్రజాజ్యోతి:



జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ లో ఈనెల 11 (బుధవారం) ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు సాధారణ పరీక్షలు నిర్వహించి క్యాటరాక్టు పోరగల వారికి ఉచితంగా ఆపరేషన్లు మహబూబ్నగర్ వెనుగొండ లయన్ రామిరెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వారా ఎనుగొండ కు పంపించడం జరుగుతుందని పరీక్షలు చేసుకునేవారు తమ వెంట ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డు ఓటర్ కార్డు ఆరోగ్యశ్రీ ఏదేని ఒక గుర్తింపు కార్డు జిరాక్స్ తో పాటు సెల్ఫోన్ నెంబర్ని తమ వెంట తెచ్చుకోవాలని కోరారు ఇతర వివరాలకు 94408765‌6లో సంప్రదించాలని అన్నారు.

## జిల్లాలో విద్యాశాఖ అధికారులు వారు ఉన్నట్టా లేనట్టా..?

- నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలు
- జిల్లాల విద్యాశాఖ తనిఖీలు శూన్యం..?
- విద్యాశాఖ నిబంధనలు తుంగలోకి..
- సెలవులు రోజుల్లో కూడా నడుపుతున్న పలు ప్రైవేట్ పాఠశాలలు
- ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై అధికారుల చర్యలేవి..?

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 08:
జోగులాంబ గద్వాల జిల్లాకేంద్రంలో ప్రభుత్వానికి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలు గద్వాల జిల్లాలో



కొందరు మాత్రమే మమ్ములను ఎవరు ఏమి చేయలేరు మమ్మల్ని ఎవరు ఆపలేరు మేము చెప్పిందే వింటారు అధికారులు అన్నట్టు ప్రవేట్ పాఠశాలల యజమాన్యం తీరు. ఎందుకు ఈమాట అంటున్నామంటే ప్రభుత్వం నియమాలను పాటించని ప్రవేట్ పాఠశాలలు ఆదివారం రోజు ప్రత్యేక క్లాసుల పేరుతో పాఠశాలలు నడుపుతున్న శ్రీ చైతన్య,కాకతీయ పలు గద్వాల్ ప్రైవేట్ పాఠశాలలు ఇది తెలుసుకున్న బీఆర్ఎస్వి నాయకులు పాఠశాలకు చేరుకుని విద్యార్థులను ఇంటికి పంపడం జరిగింది.ఇలా విరుద్ధంగా నడుపుతున్న ప్రవేట్ పాఠశాలను గుర్తించి విద్యాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలలి ఈ పాఠశాలల మీద ఎన్ని సార్లు కంప్లీట్ చేసిన ఎంఈఓ మరియు డీఈవో ఎందుకు ఈపాఠశాలల మీద చర్యలు తీసుకోవడం లేదు జిల్లా కలెక్టర్,డీఈఓ మీద ఎంఈఓ మీద చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## 2025 వ సంవత్సరంలో దేశ జనాభా లెక్కల సేకరణలో బీసీ కులగణనను చేర్చాలి

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 08:
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో స్మృతివనం పార్కులో బహుజన రాజ్యసమితి పాల్గొని వారు మాట్లాడుతూ,,దేశంలో 2025 వ సంవత్సరం జనవరిలో చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అన్ని అంశాలతో పాటు,బీసీ కులాలకు సంబందించిన జనాభా,వారి కులగణన ను కూడా తప్పనిసరిగా చేర్చాలని,తద్వారా బీసీ లను అన్ని రంగాలలో భాగస్వాములను చేయడానికి వీలవుతుందని, ముఖ్యంగా రాజకీయపరమైన రిజర్వేషన్ లను కల్పించడానికి సులువుగా అవకాశంఏర్పడుతుంది.1931లో సేకరించిన బీసీల కులాల లెక్కలు తప్ప,ప్రభుత్వాల దగ్గర బీసీ ల జనాభా సమాచారం లేకపోవడం దారుణమైన విషయం.2021వ సంవత్సరంనాటి జనాభా లెక్కలు వాయిదా పడటం వల్ల దేశంలో జనాభా సమాచారం లేకుండా పోయింది.ఇప్పటికైనా సమగ్ర జనాభా లెక్కల సేకరణను చేపట్టాలి.బీసీ ల ఉద్యోగాల,రాజకీయ పరమైన రిజర్వేషన్స్ డిమాండ్స్ వచ్చినప్పుడల్లా కోర్టులు వారి కులగణన సమాచారం ఇవ్వకపోవడం వల్ల కోర్టులు కూడా ఏ తీర్పులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతున్నది.కనుక కేంద్రం వెంటనే సేకరణకు సంబందించిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.లేదంటే అగ్రవర్ణ పెట్టుబడిదారుల వల్ల,బడా వ్యాపారుల వల్ల విపరీత దోపిడి వల్ల ఆధిపత్యంవల్ల, బహుజనుల భాగస్వామ్యం కొరవడి వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదాలు పొంచివున్నాయి.ప్రభుత్వాలు బీసీ ల డిమాండ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే బీసీలు పెద్ద ఎత్తున తమను తాము రక్షించుకోవడానికి, వ్యవస్థను కాపాడుకోవడానికి



పోరాటంలోకి దిగాల్సి ఉంటుంది.కనుక ప్రభుత్వాలు బహుజనులకు తమ జనాభాకు తగిన అన్ని అవకాశాలు కల్పిస్తూ, భాగస్వామ్యాన్ని పెంచాలి.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివరాలలో ఎలాంటి తప్పులు లేకుండా, కులగణన వివరాలను వెల్లడి చేయాలి.ఈ కార్యక్రమంలో బహుజన రాజ్య సమితి అధ్యక్షుడు ఎం.వాల్మీకి,ప్రధాన కార్యదర్శి కే.వినోద్ కుమార్,సామాజిక ఉద్యమ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## జడ్చర్ల లో నవోదయ స్కూల్ ఏర్పాటుకు ఎంపీ డీకే అరుణ కృషి చేయాలి

### మహబూబ్ నగర్ జడ్చర్ల మధ్యలో 30 ఎకరాల స్థలాన్ని తాను కేటాయిస్తా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)
ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ పాఠశాలను జడ్చర్ల మహబూబ్ నగర్ మధ్యలో వల్లూరు ప్రాంతంలో నిర్మించేందుకు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ చరవచూపి అందుకు కార్యాచరణ చేపట్టాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన రాజాపూర్ మండలంలో రంగారెడ్డి గూడ గ్రామంలో వెర్ఫో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17 లక్షల తో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జడ్చర్ల పట్టణానికి చెందిన మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు దాదాపు 40 లక్షలతో నిర్మిస్తున్న ఆలయ గోపుర నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లాకు నవోదయ పాఠశాలను ప్రకటించడం హర్షదాయకమని అన్ని పార్టీల సహాయ సహకారాలతో ఈ పాఠశాలను జడ్చర్ల మహబూబ్ నగర్ కు మధ్యలో గల వల్లూరు సమీపంలో 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అక్కడ నిర్మిస్తే ఇటు జడ్చర్లకు అటు మహబూబ్ నగర్ కు అందుబాటులో ఉంటుందని ఇక్కడ నవోదయ పాఠశాలను ఇక్కడ నిర్మాణం చేపట్టేందుకు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ చొరవ చూపాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని అన్నారు.ఈ విషయంలో రాజకీయాలకు పోకుండా అభివృద్ధి నే



మతంగా ముందుకు వెళ్దామని ఈ విషయమై అతి త్వరలోనే ఎంపీ డీకే అరుణ ను కలిసి చర్చిస్తానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మీనాజ్, కౌన్సిలర్ విజయకుమార్, కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

కల్వకుర్తి, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) :
సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజనేయులు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14,15 తేదిలలో అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ



జిల్లా మహసభలను నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ బివి. రాఘవులు, ప్రజా వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.ఈ మహాసభలకు సిపిఎం పార్టీ సభ్యులు,కార్యకర్తలు, సానుభూతిపరులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని మహాసభల సందర్భంగా నూతన కమిటీ నిర్మాణంతో పాటు అనేక ప్రజా సమస్యలపై చర్చించి, రాబోయే రోజుల్లో వాటి పరిష్కారం కోసం ఉద్యమాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అచ్చంపేట విస్తీర్ణం రీత్యా చూస్తే చాలా పెద్దది, పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఉన్న పాలకుల ఈ ప్రాంతం పై దృష్టి పెట్టలేదన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకవస్తే కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ ప్రాంత యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.అనంతరం మహాసభల పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరుశురాములు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, గ్రామ శాఖల కార్యదర్శులు శ్రీనివాసులు, యాదయ్య, పరమేష్, మరియు సిఐటియు కెవిపిఎస్ నాయకులు శంకర్ ,మహేష్ ,అశోక్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పోస్టులను భర్తీ చేయాలి

### -ఎమ్మెల్యేకు డిఎస్సి అభ్యర్థుల వినతి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 08(ప్రజా జ్యోతి)
ఉర్దూ మీడియం పోస్టులను భర్తీ చేయాలని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి డీఎస్సీ అభ్యర్థులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా డిఎస్సి అభ్యర్థులు మాట్లాడుతూ 2024లో జారీ అయిన డీఎస్సీ 2024 నోటిఫికేషన్ లో రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఖాళీగా ఉన్న మొత్తం 1,183 మంది ఉ



పాధ్యాయ పోస్టులకు గాను కేవలం 511 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయని మిగతా 672 పోస్టులు ఎస్సీ,ఎస్టీ మరియు బీసీ లోని బిసి ఏ, సి, డి కేటగిరీలకు రిజర్వు అయి ఉన్న కారణంగా ఆ కేటగిరి అభ్యర్థులు లేక పోస్టులు భర్తీ కాలేదన్నారు.దీనివల్ల ఉపాధ్యాయులు లేక ఉర్దూ మీడియం పాఠశాలలు వెనుకబడి పోతున్నాయని గతంలో కూడా ఇలాంటి సమస్య వల్ల చాలా పోస్టులు భర్తీ కానప్పుడు ఇప్పటి కాంగ్రెస్,టిడిపి ప్రభుత్వాలు డీఎస్సీ 2001-22 ఏపీపీఎస్సీ 1997 రిక్రూట్మెంట్లలో ఆ రిజర్వ్ సీట్లకే డి రిజర్వ్ చేసి ఖాళీగా ఉన్న పోస్టులను ఉర్దూ మీడియం అభ్యర్థులతో నింపారని తెలిపారు.ఇలా భర్తీ చేయడం వల్ల డీఎస్సీ అభ్యర్థులకు,పాఠశాలలకు రెండింటికి ప్రయోజనం చేకూరుతుందనిఅన్నారు. చదువుకుని ఎప్పటినుంచో వేచి ఉన్న తమలాంటి అభ్యర్థులకు ఉద్యోగాలు వస్తాయని ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి పాఠశాలల్లో విద్యార్థులకు లాభం కూ రుతుందని,ఉర్దూ మీడియం పాఠశాలలు బలేతమవుతాయని అన్నారు.నాగర్ కర్నూలు జిల్లాలో కూడా ఎప్పటినుంచో ఖాళీగా ఉన్న 15 ఉర్దూ మీడియం టీచర్ పోస్టులకు భర్తీ అవుతాయని ఈ అంశంపై తగు చర్యలు తీసుకొని ఆ పోస్టులను డి రిజర్వ్ చేసి డీఎస్సీ రెండవ జాబితా విడుదల అయ్యేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఉర్దూ మీడియం అభ్యర్థులకు న్యాయం జరిగిందని.. ఇప్పుడు కూడా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు.2024 డీఎస్సీలోనే రెండవ మెరిట్ జాబితా జిల్లాల వారీగా ప్రకటించి రాష్ట్రంలో మిగిలిన 672 పోస్టులు భర్తీ చేసి ఉర్దూ మీడియం అభ్యర్థులకు తగు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు కాజా బాబా,సొసైటీ కన్వీనర్ న్యాయవాది ఎండి అమీద్,ఎండి. అహమ్మద్, ఎం.డి సంధాని,హారున్ అలీ, డి ఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# గ్యారంటీల గారడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

## కల్వకుర్తిలో బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి పార్టీ

కల్వకుర్తి, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) :
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఏడాది గడిచిందని, ఆరు గ్యారంటీ లు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ గారడీ చేస్తుందని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ధ్వజమైతారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో



ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఆరు గ్యారంటీలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన హామీలను నెరవేర్చకుండా గారడీ చేస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి ఆడుతున్న ఆటే ప్రజా పరిపాలన దినోత్సవాలు అని దుయ్యబట్టారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టి అణగారిన వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. గత సంవత్సరం క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని రైతులను మభ్య పెట్టి రైతుల ఓట్లు దండుకుని రైతులను నట్టేట ముచ్చాడం దారుణం అన్నారు. సంవత్సరం గడిచిన 40 శాతం మంది రైతులకు ఇంకా రుణ మాఫీ కాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతాడో ఆయనకే తెలువాలని అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే కళ్యాణ లక్ష్మి కింద ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం,లక్ష రూపాయల నగదు అందజేస్తామని హామి ఇచ్చి ఆడబిడ్డలను అవమానించాడు తగ్గదన్నారు.ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు నగదు అందజేస్తాం,నిరుద్యోగులకు 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను ప్రభుత్వం నిండా ముంచిదని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీళ్ళు అందిస్తానని దొంగ హామీలు



ఇచ్చి గెలిచిన కసిరెడ్డి నారాయణ రెడ్డి తట్ట మట్టి తియ్యలేదన్నారు. నలుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు,ముఖ్యమంత్రి అభ్యర్థితో ప్రచారం చేయించి కోట్ల రూపాయలు ఖర్చు చేసి నా పై ఎన్నికల్లో గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాల,చిన్న,సన్న కారు రైతుల పొలాలు కబ్జాలు చేస్తూ దేవాలయానికి సంబంధించిన భూములు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్ల రూపాయలు సంపాదించాడు సమంజసం కాదన్నారు. నైతికంగా ప్రజలు మిమ్మల్ని గెలిపించారు, అక్రమంగా సంపాదించిన సంపాదనతో మీరు గెలువాడం ఓ గెలుప అని నిలదీశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి, బండెల రాంచందర్ రెడ్డి, ఎన్ ఎం శేఖర్ రెడ్డి, దుర్గ ప్రసాద్, రాఘవేంద్రర్ గౌడ్, బోడ నర్సింహ్మ,బాబిదేవ్, శేఖర్ రెడ్డి,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యేపై మామునూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

- వెలమ సామాజిక వర్గాన్ని దూషించిన ఎమ్మెల్యే పై కఠిన చర్యలు తీసుకోవాలి
- వినాయక కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు




**వరంగల్ సిటీ, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి):** వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై వెలమ సామాజిక వర్గం నాయకులు భగ్గుమన్నారు. ఆదివారం నగరంలోని 43వ డివిజన్ వినాయక కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 43,44 డివిజన్ ల పరిధిలోని వెలమ సామాజిక వర్గం బాధ్యులతో కలిసి స్థానిక మామునూరు పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధ్యతగల పదవిలో ఉండి ఒక సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. వెలమల అంతు చూస్తానని, భౌతిక దాడులకు దిగుతానని బెదిరించిన ఎమ్మెల్యే పై ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే బేషరతుగా వెలమ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు, ప్రహ్లాద రావు, గుజ్జ సోమేశ్వరరావు, తోపుచర్ల మురళీధర్ రావు, శ్రీనివాస రావు, తిరుమలరావు, పిన్నింటి రాజేశ్వరరావు, శ్రీధర్ రావు, కరిమెళ్ళ బాబురావు, కోదాటి కిషోర్ రావు, ప్రసాదరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**మహాముత్తారం,డిసెంబర్ 8.** ప్రజాజ్యోతి మండలంలోని బోర్లగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు చకినాల రవి గారి తండ్రి చకినాల లచ్చయ్య మృతిచెందాడు.ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ల ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి గ్రామ శాఖ అధ్యక్షులు నవరమ్ నాయక్, డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి బిసి సెల్ మండల అధ్యక్షుడు,రంగు రవీందర్, గౌడ్, మాజీ ఎంపిటిసి వావిళ్ళ పాపయ్య, నాయకులు సుదాటి సుగుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులసమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 8.** విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఉద్యోగులు ఈనెల 10 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెకు ఏఐటియుసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు,ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా విద్యా శాఖలో పనిచేస్తూ ఉన్న ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రమబద్ధీకరిస్తానని.. హామీ ఇచ్చి సంవత్సర కాలమైన తర్వాత కూడా ఆ వుసే ఎత్తడం లేదు అన్నారు..2023 వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళన సందర్భంలో.. ఇచ్చిన హామీని గుర్తు తెచ్చుకొని వెంటనే వారిని క్రమబద్ధీకరించాలని.. అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 19600 మంది ఉద్యోగులకు భద్రత కల్పించాలని, అందరికీ జీవిత ఆరోగ్య భీమా సదుపాయాలు కల్పించాలన్నారు . ఉద్యోగ విరమణ చేసేవారికి 20 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కోరిమి సుగుణ, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఇనుగుర్తి బీట్ అధికారిపై సస్పెండ్ వేటు



**ఇనుగుర్తి డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** తొర్రూరు రేంజ్ పరిధిలోని ఇ నుగుర్తి బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కొట్టం జనార్ధన్ పై సస్పెండ్ వేటు పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇనుగుర్తి నార్త్ బీట్ లో ప్లాంటేషన్ విఫలం కావడంతో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినదుకు గాను జిల్లా అటవీ అధికారి సస్పెండ్ చేస్తు ఉత్త ర్వులు జారీ చేసినట్లు తొర్రూరు రేంజ్ అధికారి రేణుక తెలిపారు.కాగా బీట్ అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. ఇనుగుర్తిలో వరుసగా అటవీ అధికారులు సస్పెండ్ కావడం అటవీ శాఖలో ఇటు ఇనుగుర్తి మండలంలో చర్చనియాంశంగా మారింది

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**మరిపెడ,డిసెంబర్08(ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల రూపకల్పనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నయంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ శంకుస్థాపన డోర్నకల్ నియోజకవర్గం కురవి మండల పరిధి అయ్యగారిపల్లి శివారు కందికొండ ప్రాంతంలో ఆదివారం రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యా, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు. కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఉండబోతున్నట్లు తెలిపారు.విశాలమైన 26 ఎకరాల విస్తీర్ణంలో అన్ని విద్యాలయాలు ఒకే చోట ఉండనున్నట్లు తెలిపారు. చదువుతో పాటు సామాజిక స్పృహ,క్రీడలు,ప్రతి క్యాంపస్లో తరగతి గదులు,ల్యాబొరేటరీలు కాకుండా.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ,ఆడిటోరియం,ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్,ఫుట్ బాల్ మైదానాలు, బాస్కెట్బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు,ఔట్డోర్ జిమ్,థియేటర్, ల్యాండ్స్కేప్ కోర్టులు వంటి అధునాతన సౌకర్యాలు కూడా ఉండనున్నాయని తెలిపారు.ఇది ప్రజల ప్రభుత్వం.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ప్రతి ఇంట విద్య కుసుమాలు విరబూయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే మురళినాయక్,ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్,అధికారులు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

## పల్లగుట్టలో అటకెక్కిన పారిశుధ్యం, రోడ్డుపై మురికి నీరు



-ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
-పట్టించుకోని గ్రామ కార్యదర్శి.
-సమస్య పరిష్కరించాలన్న సీపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్.

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 08 ( ప్రజాజ్యోతి) :- జనగామ జిల్లా, చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో సైడ్ మోరీలు లేక ఘనపూర్ మరియు పత్తెపూర్ వెళ్లే రహదారిపైన చెరువులను తలపిస్తున్న గ్రామంలోని మురికి నీరు. రోడ్డు పైన గత కొన్ని రోజులుగా మురికి నీరు పారుతున్న పట్టించుకోని గ్రామ కార్యదర్శి. ఈ దారి ద్వారా కృష్ణాజిగూడెం, పత్తెపూర్, గార్లగడ్డ తండ, నర్మట, తరిగొప్పుల గ్రామాలకు ఎక్కువగా ప్రజలు నడుస్తుంటారు. ఇది చూసి అందరు ముక్కున వెలువేసుకునే పరిస్థితి నేడు పల్లగుట్ట గ్రామానికి వచ్చిందని ఆదివారం సాదం రమేష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇదొక్కటే కాదు మండలంలో చాలా గ్రామాలలో అధికారుల పాలనలో ఈ పరిస్థితి నెలకొన్నదని అన్నారు . అన్ని గ్రామాలలో అండర్ గ్రౌండ్ మో రీలు నిర్మంచి, గ్రామనికి నాలుగు అండర్ గ్రౌండ్ రంద్రాలు తీసి వాటర్ బయటకు కనిపించకుండా చేస్తేనే భూగర్భ జలాలు పెరుగుతాయి. మురికి నీరు ఏ పంట పొలాలకు పోయినా, ఏ చెరువులోకి వెళ్లినా అది ప్రజలకు ప్రమాదం అవుతుందని కావున జిల్లా కలెక్టర్ ఈ విషయం పట్ల గ్రామాలలోని పారిశుద్యం పైన ద్రుష్టి సారించాలని సిపిఎం చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ కోరారు. పల్లగుట్ట గ్రామ పరిస్థితి ఇలా ఉన్నది, ఈ గ్రామం ద్వారా వేరే గ్రామాలకు వెళ్లే వాహనదారులకు, ప్రయాణికులు ప్రమాదాలకు గురవ్వకుండా, వారికీ అసౌకర్యం లేకుండా రోడ్డులపైన నీరు నిలువకుండా తగు చర్యలు చేపట్టాలని, సమస్యను పరిష్కరించాలని పల్లగుట్ట మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే దీని పై స్పందించాలని సాదం రమేష్ కోరారు.

## రంగశాయిపేటలో అయ్యప్ప నగర సంకీర్తన-మహా పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ

- డిసెంబర్ 14వ తేదీ శనివారం సాయంత్రం నగర సంకీర్తన, 16వ తేదీ సోమవారం మహా పడిపూజ, అన్నప్రసాద వితరణ
- అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్



**వరంగల్ సిటీ, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశా యిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో గ్రామ పడిపూజ (16వ), నగర సంకీర్తన, మహా అన్నదానము ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్ పేర్కొన్నారు. ఆదివారం రంగశాయిపేట మహంకాళి గుడి ఆవరణలో పరపతి సంఘం కమిటీ సభ్యుల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ రంగశాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 14 శనివారం రోజున సాయంత్రం 6 గంటల 15 నిమిషాలకు నగర సంకీర్తన మహంకాళి దేవాలయం నుండి గ్రామంలోని పురవీధులలో ఊరేగించబడునని తెలిపారు. అనంతరం జనతా పరపతి సంఘం నందు అయ్యప్ప స్వాములకు రిషినంద్ ట్రస్ట్ మెమోరియల్ ద్వారా అల్పాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 16వ తేదీ సోమవారం స్థానిక బీ స్వామి దేవాలయం ఆవరణలో మహా పడిపూజ అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేద బ్రాహ్మణులు వెలిదే నరసింహమూర్తి, భార్గవ శర్మ, ప్రభాకర శర్మ, ప్రదీప్ శర్మ, రాపాక గోపీశర్మ మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 16 సంవత్సరాలుగా పలువురు దాతల సహకారంతో రంగశాయిపేటలో ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది గ్రామంలోని సబ్బండ వర్గాల, భక్తుల పడిపూజ అని, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పదునెట్టాంబడి పూజను కనులారా వీక్షించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ తిరుపతి సంఘం అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్, సభ్యులు కత్తి ఎల్లా గౌడ్, బజ్జూరి వీరేశం, కోన్ రెడ్డి నవీన్ రెడ్డి, కంచ మల్లయ్య, పాల రంజిత్, కుంట శ్రీధర్, గంద్రతి కుమార్,అనుమాండ్ల రమేష్, అడుప వేణు, శెంకేశి శ్రీనివాసమూర్తి, బజ్జూరి ప్రభాకర్, సుధాకర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమిస్తాం..

- 12న ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయండి
- జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్



**పర్వతగిరి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)** హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని, హక్కుల సాధనకై డిసెంబర్ 12న ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే ధర్నాకు గొల్లకురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సంఘ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు. రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వందని అసాహనం వ్యక్తిత్వం చేశారు. ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా నాయకులు చీ మల బిక్షపతి,ఆదొండ బిక్షపతి,జంగా మల్లికార్జున, సకినాల వెంకన్న, కత్తుల శ్రీశైలం, మంతుర్తి శ్రీశైలం, మట్ట సతీష్, మధు గాని భాష, జంగ వీరమల్లు, ముక్కెర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 12న ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయండి

జి.ఎం.పి.ఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.




**రాయపర్తి, డిసెంబర్ 8 ,ప్రజా జ్యోతి.** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ హామీని తక్షణమే హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం (జి.ఎం.పీ. ఎస్.)వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో 12 నిర్వహించే ధర్నా కరపత్రాలను గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాయపర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు చెందు మల్లేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు, రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డి.డి.లు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వందని అసహనం వ్యక్తం చేశారు, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెం

## డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ద్వారానే హై స్కూల్ సాధన

**మహాముత్తారం,డిసెంబర్ 8.** ప్రజాజ్యోతి మారుమూల ప్రాంతమైన బోర్లగూడెం గ్రామంలో మరియు పరిసర ప్రాంతాల్లో హై స్కూల్ లేకపోవడాన్ని గమనించిన డిటిఎఫ్ అక్కడి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్యను అందించడానికి చేసిన కృషి నేడు ఫలించింది. డిటిఎఫ్ కార్యదక్షత పట్టుదల, కృషి నేడు మారుమూల గ్రామాల పిల్లలకు ఉన్నత విద్యను అందించడానికి హై స్కూల్ సాధించడంతో డి టి ఎఫ్ కృషి మరువరానిదని గ్రామ ప్రజలు కొనియాడారు. హై స్కూల్ సాధన కోసం ప్రయత్నం చేసిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీ బోర్ల గూడెం ప్రాంత ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మా ప్రాంతాన్ని గుర్తించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి అయిత తిరుపతిలకు, జిల్లా కౌన్సిల్ మెంబర్ దేవుసింగ్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోయిన్, విజయ్ కుమారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**టేకుమట్లడిసెంబర్08** ప్రజాజ్యోతిన్యూస్ మండలంలోనిరాఘవరెడ్డిపేటగ్రామానికిచెందినమందకృష్ణమాదిగ వ్యక్తిగత పిఎ దూడపాకశ్రీనివాస్ తాతలింగయ్యఇటీవల మరణించగావారి చిత్ర పటానికిపూలమాలవేసినివాళులుఅర్పించివారికుటుంబాన్ని పరామర్శించినబిజెపిసోషల్ మీడియాజిల్లా కన్వీనర్ దుగ్యాలరాంచందర్ రావు.వారివెంటబిజెపి జిల్లానాయకులుకూర సురేందర్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శిగుర్రపు నాగరాజు, ఉపాధ్యక్షులుఎడ్లరాజు,తదితరులుఉన్నారు.

## పూర్తి ఆయకట్టుకు నీరందిస్తాం: శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

రైతుల సమక్షంలో పాకాల తైబంది కరార్



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** ఖానాపురం మండలం కేంద్రంలో పాకాల తైబందీ రైతుల సమక్షంలో అధికారులు స్థానిక శాసన సభ్యులు పాల్గొని ఖరారుచేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ. ఈనెల 25 నుంచి పాకాల పూర్తి ఆయకట్టుకు రవి పంటకు నీరు అందిస్తామని ఎగువ దిగువ రైతులు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని కాలువల మరమ్మత్తులు కొనసాగిస్తామని ఏప్రిల్ 30 నాటికి పంట చేతికచే విధంగా విత్తనాలు, వంగడాల వేసుకోవాలని ఏప్రిల్ మాసం దాటితే విపత్తుల సంభవించే ప్రమాదం ఉంటుంది కాబట్టి పూర్తిస్థాయిలో పంటలు చేతికందే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఏప్రిల్30 మాసం నాటికే పంట పండించే విధంగా రైతుల సన్నద్ధమై,మంచి దిగుబడి అందించాలని సూచించారు.వచ్చే ఖరీఫ్ నాటికి పాకాల తూముల రిపేరు చేయించి 2025 ఖరీఫ్ నాటికి రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. అంతకుముందు రైతులతో ఇష్ట గోష్టి నిర్వహించి తైబంది ఖరారు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నీటిపారుల శాఖ అధికారులు,ఆర్డిఓ రెవిన్యూ అధికారులు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకాల చెరువు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## సర్వాపురం పద్మశాలి సంఘం భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

**నర్సంపేట/ప్రజాజ్యోతి** నర్సంపేట పట్టణంలోని సర్వాపురంలో సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న పద్మశాలి భవనాన్ని. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్వపురం అధ్యక్షులు రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వతహాగా నిధుల సేకరణతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆదర్శమని అన్నారు. పద్మశాలి సర్వపురానికి చుట్టూ పరహరి గోడ కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే అన్నారు పద్మశాలీలంతా ఒక తాటిపై ఉండడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలోవరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు కూచన రవీందర్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్ , గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు , అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్ , ప్రధాన కార్యదర్శి (కార్యాలయం) గంజి శ్రీనివాస్ , చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ , వరంగల్ జిల్లా కన్వీనర్ బాల్నే శరత్ బాబు , పెండం రామానంద్ టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శులు పెండం శివానంద్, వలపదాసు శ్యాంసుందర్ , గుడిమల్ల కృష్ణ రావు, జిల్లా నాయకులు, మహిళా కార్యవర్గం వందలాదిమంది పద్మశాలీయులు పాల్గొన్నారు.



# వానరానికి అంత్యక్రియలు

గరిడేపల్లి,డిసెంబర్ 08(ప్రజా జ్యోతి): వానరానికి (కోతి)కి అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. నిత్యం ఉ



దయం,సాయంత్రం కోతులు కాలనీలలో సంచరిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో ఉదయం ఓ కోతి చనిపోయి పడి ఉండగా గమనించి స్థానికులు అందరూ అక్కడికి చేరుకున్నారు. వానరాన్ని ఆంజనేయుడిగా భావించి డప్పు చప్పుళ్లతో అంత్యక్రియలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మల్రి వీరాస్వామి,చెరుకుపల్లి అంజయ్య, నల్లగొండ భిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బయో గ్యాస్ ప్లాంట్ సందర్శన

గరిడేపల్లి,డిసెంబర్ 08(ప్రజా జ్యోతి): కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో బయో గ్యాస్ ప్లాంట్ ని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం విద్యార్థినిలు సందర్శించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో మేకల వీరయ్య మరియు నాగలక్ష్మి ల గృహము నందు బయో గ్యాస్ ప్లాంట్ ని గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమంలో (రావె ) భాగంగా సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ ప్లాంట్ 1984 లో సబ్సిడీ ఆధారంగా స్థాపించబడిందని,ఈ ప్లాంట్ లో రెండు భాగాలు ఇన్ లెట్(ప్రవేశం)మరియు అవుట్ లెట్(నిష్క్రమణ) గా ఉన్నాయన్నారు. ఇక్కడ గేదెల పేడను ఉపయోగించి బయో గ్యాస్ ను ఉత్పత్తి చేస్తారని, ప్లాంట్ పరిమాణం ఐదు





అడుగుల ఎత్తు ఎనిమిది అడుగుల వెడల్పుతో ఉందని ఈ ప్లాంట్ ఫ్లోటింగ్ డ్రమ్ పద్ధతిలో రూపొందించబడిందన్నారు. ఇది పదిమంది కుటుంబాలకు సరిపడా గ్యాస్ ఉత్పత్తి చేస్తుందని ప్లాంట్ వీరి దగ్గర గత నలభై ఏళ్లుగా నిరంతరం పనిచేస్తూ పర్యావరణహితమైన ఇంధనాన్ని అందిస్తుందన్నారు. ఇది గ్రామీణ ప్రజలకు ఉపయోగకరమైన గ్యాస్ సరఫరాగ నిలుస్తుందన్నారు.

**వరి విత్తనాలపై అవగాహన:**

యాసంగిలో అన్ని స్వల్పకాలిక రకాలు వేసుకోవచ్చని చలి ఉధృతిని బట్టి పంటకాలం 15 నుండి 30 రోజులు వరకు పెరుగుతుందని చలికి ప్రత్యేక యాజమాన్యం పాటించాలన్నారు. ఉత్తర, మధ్య,దక్షిణ తెలంగాణ లకు వివిధ వ్యవసాయ వాతావరణ అనుకూలిత రకాలు సిఫారస్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం హైదరాబాద్ కి చెందిన విద్యార్థినీలు గీతిక,శ్రీవర్ధిని, నందినీ,లావణ్య,హరిణీ,హిరణ్మయి,కృష్ణవేణీ, మేఘనా, రైతులు బద్యా నాయక్, ప్రసాద్,జి. లింగయ్య,శ్రీను, కృష్ణమూర్తి,మెక్కల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సంబరాలు..!

**రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం**

**నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం**

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**

హాలియా,డిసెంబర్8(ప్రజా జ్యోతి) : ఏడాది కాలంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెంది వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సంబరాలను జరుపుకుంటున్నారని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ విమర్శించారు. ఆదివారం హాలియా లోని నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో



మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాక బేశజాలకు పోయి ప్రతి రోజు మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఏడాదికాలంగా ప్రస్తుత ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఏ ఒక్కపని చేసిన దాఖలాలు లేవు. అభివృద్ధి శూన్యం అందుకు బహిరంగా చర్చకు సిద్ధమని నోముల భగత్ సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడాది కాలంలో రూ. 150 కోట్ల రూపాయలు తీసుకొచ్చి నియోజకవర్గ పరిధిలో రహదారులు,భవనాలు,వంతెనలు, అంతర్గత రహదారులు,డ్రైనేజీ కాలువల నిర్మాణం వంటి సదుపాయాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. జానారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్,ఆసుపత్రి భవన నిర్మాణ పనులను సైతం బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తన తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహాయ్య పూర్తి చేశారని గుర్తు చేశారు. ఏడాది కాలంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నియోజకవర్గానికి ఏం పనులు చేశాడో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు, రైతు బీమా,వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,దళిత బంధు, వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు,చేనేత కార్మికులకు పింఛన్లు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తవుతున్న గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన 6 హామీలలో ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవని తెలిపారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్,నల్లగొండ మెడికల్ కాలేజ్ ఏర్పాటుచేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ప్రస్తుత నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఏడాది కాలంలో ఏ ఒక్క పని చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ఎమ్మెల్యే చేస్తున్న వికృతి చేష్టలు చూసి తన తండ్రి జానారెడ్డి సిగ్గుతో ఏదో ఒక రోజు తలదించుకునే రోజు వస్తుందని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు,ఈరోజు అధికార పార్టీ నాయకులు ఏ విధానాన్ని అనుసరిస్తున్నారో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,తాటి సత్య పాల్, జటావత్ రవి నాయక్, నాగులవంచ తిరుపతిరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్,మాజీ మార్కెట్ చైర్మన్ లు జవ్వాజి వెంకటేశ్వర్లు, కామెర్ల జానయ్య,మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండలు,వెంకట్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్లు చాపల సైదులు,రావుల లింగయ్య,సురభి రాంబాబు,ఆవుల సైదులు,యూత్ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, మెండే సైదులు,జానకి రాములు, మధు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

**ఘనంగా శ్రీ స్వర్ణగిరీషుడి తిరువీధి ఉత్సవం**

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు. 10:30 నుండి 12:00 వరకు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత



స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం లో హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ చిగుళ్ల రామ్మూర్తి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్గగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద



నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు

# పద్మశాలి భవన్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన మార్కండేయ పద్మశాలి భవన్ ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్





ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ.. పద్మశాలీలు సమష్టి కృషి ఫలితంగా ఇక్కడ కావలసిన వనరులను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. అగ్గిపెట్టెలో చీరలు నేసి, రాజులను మెప్పించిన చరిత్ర వారికి ఉందన్నారు. నాడు కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కుల సంఘాలను ఆదరించిందన్నారు.

వారికి కావలసిన అన్ని రకాల కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాలను నిర్మించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్,వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తిరుమల ప్రగడ రాహుల్, మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎనగందుల గిరి, కార్యదర్శి,అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీను, చేనేత జౌళి శాఖ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెండెం గణేష్ నేత,పెండెం రామ్మూర్తి,పద్మశాలి సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్లు : సిపిఐ జిల్లా నాయకులు యాకుబ్

గరిడేపల్లి,డిసెంబర్ 08(ప్రజా జ్యోతి): కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్లల మారాయని సిపిఐ జిల్లా నాయకులు యాకుబ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో కోలా నాగమణి అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఈనెల 16,17 నా కలెక్టరేట్ కార్యాలయం ముందు తమ సమస్యల పరిష్కారం కోసం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తానని 2015లో మోడీనే స్వయంగా ప్రకటించాడు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను,వేతనాల కోడ్,సామాజిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, భద్రత-ఆరోగ్యం-పని పరిస్థితుల సంబంధిత కోడ్ అని నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం హరిస్తున్నదని మందబలంతో,ప్రతిపక్ష పార్టీలను పార్లమెంట్ నుంచి బహిష్కరించి ఎటువంటి చర్చ లేకుండా వాటిని ఆమోదింప చేసుకుంది. పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మిక హక్కులను కాల రాస్తుంది. ఈ కోడ్ రావడానికి ముందు కార్మికుల డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడానికి 14 రోజుల వ్యవధి సరిపోయేది. ఇప్పుడు దాన్ని 60 రోజులకు పెంచారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ నెరవేర్చి



వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేబర్ కోల్డ్ వల్ల కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, బానోతు విజయ,సురబమ్మ, నాగలక్ష్మి,జ్యోతి,కోల నాగమణి,ఎడవెల్లి పద్మ,లక్ష్మీ తది తరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గురు శిష్యులు

**తోటి స్నేహితులకు ఆపద వస్తే ఆదుకోండి**

**టస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

చండూరు డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి): వారంతా చండూరు గాంధీజీ పాఠశాలలో చదువుకున్న బాల్యమిత్రులు (2011-12,10వ తరగతి బ్యాచ్). బాల్య మిత్రులలో ఒక అమ్మాయి భర్త ఇటీవల మరణించడం, ఆమెకు



ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో దుఃఖంలో మునిగారు. ఏ విధంగానైనా తమ స్నేహితురాలు దోమలపల్లి జ్ఞానేశ్వరికి సహాయపడాలనే ఆలోచన వచ్చింది, వచ్చిందే తడవుగా అందరూ కొన్ని డబ్బులను పోగు చేసారు, 87,000 రూపాయలు అయ్యాయి. వీటన్నింటిని తీసుకొని తమ గురువు అయిన గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దగ్గరకు వెళ్లి విషయం తెలుపగా, తాను తన గాంధీజీ ఫౌండేషన్ ద్వారా 20వేల రూపాయలను కలిపి 1,00,000 రూపాయలను జ్ఞానేశ్వరి ఇద్దరు కుమార్తెల పేరు మీదుగా బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేద్దామని నిర్ణయించి, ఆదివారం నాడు గాంధీజీ విద్యాసంస్థల యందు 1,00,000 రూపాయల చెక్కును, 7,000 రూపాయల నగదును గురుశిష్యులందరు కలిసి దోమలపల్లి జ్ఞానేశ్వర్ కి అందించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థలు మరియు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని బాల్యంలో కలిసి చదువుకున్న స్నేహితులలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకోవాలని, దానికి ఎప్పుడూ నేను ముందుంటానని అన్నారు. దోమలపల్లి జ్ఞానేశ్వరి ఇద్దరు పిల్లలను పదవ తరగతి వరకు మా గాంధీజీ ఫౌండేషన్ ఉచితంగా చదివిస్తుందని, ఆమె ధైర్యంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, మాదగోని స్వామి, పులకరం వెంకన్న, సోము రవికుమార్, మన్నెం ప్రవీణ్, గురిజ శివ, బొమ్మరగోని ఉదయ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాంపల్లి అశోక్, ఎర్రజెల్ల అనిల్, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలు,తండాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి..

మిర్యాలగూడ, డిసెంబర్ 08,( ప్రజాజ్యోతి ): నల్గొండ జిల్లాలో అత్యధిక గిరిజన జనాభా కల్గిన మిర్యాలగూడ,నాగార్జున సాగర్ నియోజకవర్గాలలో గిరిజన విద్యాభివృద్ధి కోసం ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలతో పాటు,గిరిజన మారుమూల తండాల అభివృద్ధి కోసం ట్రైకార్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ఏకలవ్య గురుకుల ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు కమిటి సభ్యులు , తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆడవత్ శరత్ నాయక్ కు ఆదివారం కొండ్రపోల్ లో వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరత్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జనాభా అత్యదికం గల నియోజకవర్గాల్లో గిరిజన అక్షరాస్యత పెంపుదలకు ఆదర్శ ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు అవశ్యకమని చెప్పారు. దాంతో పాటు కనీస సౌకర్యాలు లేని మారుమూల తండాలు, అవసాల అభివృద్ధి, కనీస సౌకర్యాలు కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల, జైత్రం నాయక్, దీరవత్ మోహన్ నాయక్,సైద నాయక్, జామ్ల నాయక్,కౌన్సిలర్ రవి నాయక్,శశిధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే శనిగ్రహం

- **వారి హయాంలోనే ఫ్లోరైడ్ మహామారి విజృభించింది**
- **కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్ లో కాదు.. గాంధీభవన్ లో పెట్టుకోండి**
- **ముఖ్యమంత్రి సభ అభాసు పాలైంది**
- **వారు చేసింది ఏం లేదు.. అంతా కెసిఆర్ ముందు చూపుతో జరిగినవే**
- **కొత్త పనులకు శంకుస్థాపన చేసుకునే దమ్ము జిల్లా మంత్రులకు లేదు**
- **ఉమ్మడి జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలన్నీ కెసిఆరే తీర్చారు**
- **జిల్లా మంత్రి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు**
- **నల్లగొండ సీఎం పర్యటనపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్**
- **కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నాడు..వారి మనసుల్లో గూడు కట్టుకున్నాడని వ్యాఖ్య**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ అభాసుపాలైందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల పేరిట పలు



ప్రారంభోత్సవాలు కోసం నల్లగొండ వచ్చి చేసిన సభ ప్రసంగం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఆదివారం నల్లగొండ బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నల్ల బోతు భాస్కర్ రావు, నోముల భగత్, జెడ్పి మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మ న్ మందడి సైదిరెడ్డిలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అట్టహాసంగా నల్లగొండ పర్యటన కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చివరికి కేసీఆర్ హయాంలో పూర్తి చేసిన పనులను ప్రారంభోత్సవాలు చేశారన్నారు. జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ఒక్కటంటే ఒక్క రూపాయితో చేపట్టిన సొంత పనులకు కనీసం శంకుస్థాపన చేసే దమ్ము లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు, దేశంలో అతి పెద్దదైన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును కట్టుకున్నామని, అదంతా కేసీఆర్ విజన్, ముందు చూపు అని తేటతెల్లమైందని గుర్తు చేశారు. 2027 నాటికి 24 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరుకోవాలని టార్గెట్ గా పని చేసినమని, కేసీఆర్ చేసిన కృషితో పట్టుదలతో యాదాద్రి ప్లాంట్ ను పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే శని గ్రహమని కాంగ్రెస్ హయాంలోనే ఫ్లోరైడ్ మహమ్మా విజృభించి మానవాళికి పెను ప్రమాదంగా నిలిచిందని, అలాంటి మహమ్మరిని కేసీఆర్ భగీరథ నిటితో రూపుమాపారని తెలిపారు. నల్లగొండ జిల్లా మంత్రి మతిస్థిమితం లేకుండా మాట్లాడాతున్నాడని, యాదాద్రి ప్లాంట్ ను కులగొడతామంటూ ప్రగల్భాలు పలికాడని, టిఎస్జిటి కేస్ ల లో కోమటిరెడ్డి ప్రమేయం ఉందేమో అని అనుమానం కలుగుతుందని వ్యా ఖ్యానించారు. యాదాద్రి ప్లాంట్ ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటాడేమో అనుకున్నాము. కానీ బుద్ధి తెచ్చు కొని ఆ పని చేయలేదని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదాద్రి ప్లాంట్ కు,మెడికల్ కాలేజీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కెసిఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే అవి పూర్తి చేశామని, కేసీఆర్ వ్యవసాయ రంగంపై తీసుకున్న సంచలనాత్మక చర్యలతో నల్లగొండ జిల్లా అధిక మొత్తంలో లబ్ది పొందిందని అన్నారు. నేడు రాష్ట్రంలో 30 వేల కోట్లను అన్నదాతలకు ఏగ్గొట్టారని, రైతులకు రూ. 12 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, నిన్న రేవంత్ సభలో మాట్లాడుతుంటేనే ప్రజలు సభ నుంచి వెళ్లిపోతున్నారని అప్పుడు కేసీఆర్ వస్తుంటే ప్రజల్లో ఉత్సాహం పెల్లుబికేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి కి ఏతులు ఎక్కువ అయ్యాయని, మేము ఇచ్చిన ఉద్యో గాలను రేవంత్ సిగ్గు లేకుండా తన ఖాతాలో వేసుకుం టున్నాడని, ఉదయ సముద్రం ప్రాజెక్టును కూడా మేమే ట్రయల్ రన్ చేసి నీళ్లు ఎత్తి పోసామని, దాన్ని మళ్ళీ నిన్న ట్రయల్ రన్ చేసి హంగామా చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అల్ప సంతోషిగా నిలిచారని వ్యాఖ్యానించారు. అసలు వాస్తవాలు అన్ని ప్రజలకు తెలుసునని, ఎస్ఎల్బిసి ప్రాజెక్టు లో టిబిఎమ్ మిషన్ ను కుట్ర పూరితం గా తెచ్చింది ఎవరో ప్రాజెక్టు ఆలస్యానికి కారణం ఎవరో త్వరలోనే ప్రజలకు వెల్లడిస్తానని, మూసి ప్రక్షాళన సైతం మేమే మొదలు పెట్టామని అంటూ అసలు నల్లగొండ ను సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని వ్యవసాయంను ఆగం చేస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. నల్లగొండ కు గోదావరి జలాలను తెచ్చింది కేసీఆర్ అని ఇవ్వాళ గోదావరి నీళ్లను బంద్ పెట్టింది మాత్రం కాంగ్రెస్ నాయకులు అని ఆరోపించారు. కాళేశ్వరం తోనే రాష్ట్రంలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరిగాయని, కాళేశ్వరం గొప్పతనం కాంగ్రెస్ మూరు లకు అర్థం కాపోవడంతో నల్లగొండ జిల్లా ఐదేళ్లు వెనక్కి పోయిందని, జిల్లా మంత్రులు దద్దమ్మ ల్లాగా పలాయనం చిత్తగిస్తున్నారని విమర్శించారు. అసలు అభివృద్ధి అంటే ఏంటో వీళ్లకు తెలియదంటూనే జిల్లాను దోచుకొని మంత్రులు జేబులు నింపుకుటున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో వున్నారని, కేసీఆర్ ప్రజల మనసుల్లో గూడు కట్టుకున్నారని, రేవంత్ కు కేసీఆర్ అంటేనే వణుకు వస్తున్నదని, కాంగ్రెస్ మాత అనే విగ్రహన్ని వాళ్ళు పెట్టుకుం టున్నారని, కాని మేము మాత్రం అంగీకరించే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ మాత మాకు నచ్చలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సొంత మాత విగ్రహం తరహాలో ప్రతిష్టించబోతున్న విగ్రహాన్ని సచివాలయంలో పెట్టొద్దని బిఆర్ఎస్ పార్టీ అంగీ కరించటం లేదని తెలిపారు. ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీ కి చెందిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అంగీకరించేది లేదంటూ బహిరంగంగానే వ్యతిరేకి స్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్ లో కాదు గాంధీభవన్ లో పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, కల్లు గీత కార్మిక సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ బొర్ర సుధాకర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి, నల్లగొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీం పాషా, బక్క పిచ్చయ్య, కొండూరి సత్యనారా యణ,లోడంగి గోవర్ధన్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి,కనగల్,నల్గొండ, నార్కెట్ పల్లి, మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగొని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఏడవ వార్డు కౌన్సిలర్ మారగోని గణేష్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి, చెర్వు గట్టు మాజీ చైర్మన్ మేకల రాజి రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఉట్కూరు సందీప్ రెడ్డి మాజీ సర్పంచులు, కడారి కృష్ణయ్య సిరిగిరి వెంకట రెడ్డి, కోట్ల జయపాల్ రెడ్డి,విద్యార్థి నాయకులు బొమ్మర బోయిన నాగార్జున, కట్ట శ్రీను, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాలో ఉచిత వైద్య శిబిరం



**రెంజల్, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం నీల గ్రామంలోని ఆదివారం రోజున లక్ష్మీ ప్రియా హస్పటల్ మరియు డిఆర్ ట్రేడర్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ సంతోష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చైతన్య,పాల్గొని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ శిబిరం ద్వారా 170 మంది వ్యాధిగ్రస్తులు లబ్ధి పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ట్రేడర్స్ వ్యవస్థాపకులు దయాకర్ రెడ్డి, ఎజాస్ హైమద్, సూర్య ఆరోగ్య సంస్థ కార్యనిర్వాహన అధికారి రాజేంద్ర కుమార్, వినోద్, విక్రమ్, లక్ష్మీ ప్రియా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సమీర్ మరియు షాహి యూత్ సభ్యులు సద్దాం హైమద్,మెహరాజ్, తహ, సోను,ముసేఫ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఏస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

## ఆర్టీఐ హక్కు చట్టం కమీషనర్లను నియమించాలి

* తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జి.వెన్నెల



**రామారెడ్డి డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జి.వెన్నెల ని మాదాపూర్ లోని కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.వెన్నెల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ అరిమీ శెట్టి దయానంద్ అస్తమయం

- 40 సంవత్సరాలుగా జర్నలిజంలో కొనసాగి తుది శాస వరకు జర్నలిజంలోనే జీవించి తుది శ్వాస విడిచారు.



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి);** సీనియర్ జర్నలిస్ట్ ఆరిమి శెట్టి దయానంద్ ఆదివారం స్వర్గస్తులైనారు. గత 40 సంవత్సరాలుగా ఏకధాటిగా ప్రముఖ దిన పత్రికల్లో పని చేస్తూ కామారెడ్డి పట్టణంలో దయానంద్ పేరు తెలియని వారు లేరు.దయన్నా.. నిర్దయగావెళ్ళిపోయాడు, ఉదయం, వార్త, ఆంధ్ర ప్రభ , సూర్య, మనం తదితర ప్రముఖ దినపత్రికలలో ఇతర పలు పత్రికల్లో నిఖార్సయిన జర్నలిస్టుగా పనిచేశారు.40 ఏళ్ల కామారెడ్డి జర్నలిజం అనేక ఆటుపోట్లు. పీపుల్స్ వార్ ఆవిర్భావం, సమాంతర ప్రభుత్వం అమలు, పోలీసుల అణచివేత, మావోయిస్టు రూపాంతరం, కామారెడ్డి ప్రతి సామాజిక సమస్యలు, డిస్టిల్లరీ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ఉద్యమం, ఎన్కౌంటర్లు, పీపుల్స్ వార్ ఆవిర్భావం, సమాంతర ప్రభుత్వాన్ని కళ్ళారా చూశారు. పత్రికలలో రిపోర్ట్ చేశారు. పీపుల్స్ వార్ నుండి మావోయిస్టు పార్టీగా రూపాంతరం,కామారెడ్డి, నిజామాబాద్ పల్లెలలో నక్సలైట్ల ఉద్యమం, ఉవ్వెత్తున ఎగసిన ప్రజా ఉద్యమాలను పల్లెల్లో భయానక వాతావరణం పత్రికలలో దయన్నతో పాటు మేము పత్రికల్లో రిపోర్టు చేశాం.కామారెడ్డి అభివృద్ధి క్రమంలో పాల్గొన్నారు.నిజమే. నిర్దయగా వెళ్ళిన దయన్న లేని లోటు పూడ్చలేనిది. దయన్నా ఆత్మకు శాంతి చేకూరాలని.కుటుంబానికి పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యం కె జె యప్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ముదాం శంకర్ పటేల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, మాజీ లైబ్రరీ చైర్మన్ పున్న రాజేశ్వర రావు, తెలంగాణ జేఏసీ కన్వీనర్ అడ్వకేట్ జగన్నాథం, మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు , సి డి సి మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు పోచయ్య, పాత్రికేయులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా నుంచి సర్వేశ్వర్ ఫుడ్స్‌కు భారీ ఆర్డర్

*5350 మెట్రిక్ టన్నుల బాస్మతి బియ్యం ఆర్డర్ అందుకున్న సర్వేశ్వర్ ఫుడ్స్

**బంజారాహిల్స్, డిసెంబర్8(ప్రజాజ్యోతి) :** భారతదేశంలో ప్రముఖ బాస్మతి బియ్యం సరఫరాదారులలో ఒకటైన సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ అమెరికా నుంచి భారీ ఆర్డర్ పొందినదని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐసిఫోల్ ఎల్ఎల్సీ (యుఎస్ఎ) నుండి 5.84 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 498 మిలియన్) విలువైన 5,350 మెట్రిక్ టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి ఆర్డర్‌ను సొంతం చేసుకుందని తెలిపారు. ఐసిఫోల్ ఎల్ఎల్సీతో ఈ ప్రధాన ఆర్డర్‌ను పొందడం గర్వకారణంగా ఉందని, తమ సంస్థ నాణ్యతా ప్రమాణాలు, సమయానుసారమైన సరఫరా, విశ్వసనీయత ఐసిఫోల్ సంస్థకు మమ్మల్ని మెచ్చుకోగలిగేలా చేశాయని, మేము మా పర్యవేక్షణను మరింత విస్తరించి, నైంబార్క్ బ్రాండ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలి



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు వినతి

హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిని బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. రేపు జరిగే శాసనమండలి సమావేశాలలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ప్రస్తావిస్తానన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి దృషికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా చర్యలు



ఇచ్చోడ ఎస్ ఐ తిరుపతి

**ఇచ్చోడ, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చెరుకు గా సాగుతున్న నేపథ్యంలో ప ట్టణ సమీపంలో ఉన్న పాత బస్ స్టేషన్ ను తిరిగి పు నరుద్ధ రించనున్న సందర్భంగా ప్రయా ణికులు ఇలాంటి అసౌకర్యాల కు, ఇబ్బందులకుగురికా కుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఇ చ్చోడ ఎస్సై తిరు పతి తెలి పా రు. ఆదివారం ఆయన ఇచ్చో డ లోని బస్ స్టేషన్ ను సంద ర్శించి ప్రయాణీకులు ఇబ్బం దులు ఎదుర్కొకుండా ఉండేం దుకు ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆటో యజమానులు కూడా ప్రయా ణికులను ఎలాంటి ఇబ్బందుల కు గురి చేయవద్దని, బస్సుల కు ఆటంకాలు కలిగించవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధన లు పాటించి ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కోరారు. ప్రయాణి కులు ఎలాంటి సమస్యలు ఉ త్పన్నమైన వెంటనే స్థానికంగా ఉండే పోలీసు సిబ్బందికి తెలి య జేయాలని, సమాచారం ఇ వ్వాలని, పోలీసుల సేవలను వినియోగించుకోవాలని ఆయ న సూచించారు.

## సీఎస్ఐ చర్చిలో కాంగ్రెస్ నాయకులకు సన్మానం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో కాంగ్రెస్ ఏడాది ప్రజాపాలన ఉత్సవాల ఇన్‌చార్జి సముద్రాల వేణుగోపాలచారి, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, చర్చిల మరమ్మతులకు కృషి చేస్తుందని, ఎటువంటి సమస్యలున్నా నుడా చైర్మన్ కేశ వేణు దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు రీవా జార్జ్, ఇన్ చార్జి రెవా ప్రకాశ్, రెవ కృపాకర్, ప్రధాన కార్యదర్శి సుధీర్, కాంగ్రెస్ నాయకుడు బెన్సన్ (బెన్నీ) తదితరులు పాల్గొన్నారు.





## బోర్గం గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి కొరత

**రెంజల్, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని బోర్గం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో తాగునీటి సదుపాయం లేక కాలనీవాసులు కాళీ బిందెలతో రోడ్డు ఎక్కారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి తమ కాలనీలో తాగునీటి సదుపాయం సరిగ్గా లేదని ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శికీ పలుమార్లు విన్నవించిన తమ గోసను పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు.కనీసం మిషన్ భగీరథ వాటర్ కూడా రెండు మూడు రోజులకు ఒక్కసారైనా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తక్షణమే పరిష్కారం చేయాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాలానివాసులు లక్ష్మణ్, కళ్యాణ్, గంగామణి, అనిత, దత్తవ్వ, పోసాని, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి కంపౌండ్‌లో వ్యక్తి దారుణ హత్య



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలోని మిర్చి కంపౌండ్ లో యూసుఫ్(45) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మహారాష్ట్రలోని నాందెడ్ కు చెందిన యూసుఫ్ తో పాటు మరో ఇద్దరు ఓ ట్రాన్స్‌పోర్టు కార్యాలయం ఎదుట నిద్రించారు. ఉదయం యూసుఫ్ దారుణ హత్యకు గురికాగా, మిగతా ఇద్దరు వ్యక్తులు అక్కడ కనిపించలేదు. దుండగులు అతడిని గొంతుకోసి హతమర్చారు. ట్రాన్స్ పోర్టు యజమాని పోలీసులకు సమాచారం అందించగా వన్ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి, ఎస్సై మొగులయ్య ఘటనాస్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్ ను రప్పించారు. యూసుఫ్ తోపాటు నిద్రించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## పెన్షనర్స్ డే ను విజయవంతం చేయండి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** డిసెంబర్ 17న జాతీయ పెన్షన్స్ డే సందర్భంగా నిజామాబాద్ లోని న్యూ అంబేద్కర్ భవన్ నందు తెలంగాణ ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డేని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు తెలిపారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్ నందు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ డే సందర్భంగా రెండు రోజులపాటు ఆటల పోటీలను రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెన్షన్ అనేది ప్రాథమిక హక్కుగా గుర్తించిన దినంగా డిసెంబర్ 17న దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా పెన్షన్ అనేది ప్రమాదంలో పడిందని దానిని కాపాడుకోవడం కోసం పునరా అంకితం అవటం కోసం ఈ కార్యక్రమాన్ని నిజామాబాదులో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగులందరూ డిసెంబర్ 17 న్యూ అంబేద్కర్ భవన్ లో సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ ఎస్ కిరణ్ కుమార్, జాతీయ రాష్ట్ర పెన్షనర్స్ యూనియన్ నాయకులు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య వర్మ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం తాను 18 సంవత్సరాల నుంచి పోరాడుతున్నానని, అందరి మద్దతుతో మండలి ఎన్నికల బరిలో నిలుస్తున్నానని అన్నారు. తనను ఆదరించాలని కోరారు. సమావేశంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేశ్ యాదవ్,టీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రాజు, టీఎల్ఎఫ్ నిజామాబాద్ నగర అధ్యక్షుడు గజానంద్,జిల్లా నాయకులు నవీన్, శ్రీకాంత్, మురళి,విజయ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ మచ్చేందర్ రెడ్డి



**జగదేవపూర్:డిసెంబర్ 08(ప్రజాజ్యోతి)** కొమురవెల్లి ఆలయ కమిటీ డైరెక్టరుగా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత నెరేళ్లపల్లి మచ్చేందర్ రెడ్డి నియామకం కాగా ప్రమాణం స్వీకారం చేశారు. ఆదివారం మునిగడపలో కొమురవెల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ములోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమురవెల్లి ఆలయం డైరెక్టర్ గా నియా మకం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు నర్సా రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సినియ ర్ నాయకుడు న్యాలమడుగు హన్మంతరెడ్డి, రవీందర్ రెడ్డి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

* జిల్లా పరిషత్ హై స్కూల్ కావేలి జీవశాస్త్ర ఉపాధ్యాయులు హాజర బెగం



**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ కోహిర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ కావేలి ఉపాధ్యాయరులు హాజర బెగం జీవశాస్త్ర ఉపాధ్యాయులు కు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అల్జీవత్ రాణి మరియు మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఉపాధ్యాయానికి మరియు విద్యార్థి మాస్టర్ మహమ్మద్ ముస్తఫా కి అభినందించారు. వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఇన్స్పైర్ సైన్స్ అవార్డు కి గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఇస్తాయి మరియు రాష్ట్ర స్థాయిలో ఎస్ సి ఈ ఆర్ టి కార్యాలయం ద్వారా ఎన్ఐఐటి వరంగల్ లో జరిగిన విజ్ఞానమేలలో జాతీయస్థాయికి ఢిల్లీ పంపడం జరిగింది. ఏకైక ఉర్దూ మాధ్యం నుంచి నమోదు అయింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల విన్నుతున్న కార్యక్రమానికి మరియు విజ్ఞానాన్ని విద్య రంగంలో తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేష్. శ్రీనివాస్, అశోక్, ఇలియాజ్ అహ్మద్ అబ్దుల్ హై, మహమ్మద్ రజియోద్దీన్, ఉజ్వల, సంగీత, బాబురావు, సురేఖ, అవార్డు గ్రహీత హాజర బెగం, మాస్టర్ మహమ్మద్ ముస్తఫా కి సన్మానించారు.

## శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 8** కౌడపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు.ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఆలయ కమిటీ సభ్యులు సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మండల్ జనరల్ సెక్రటరీ ఈసీగా చింతలగట్టు శివరాజ్ ఎన్నిక

**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్)** యూత్ కాంగ్రెస్ ఎన్నికల అంతరం బుధవారం ఫలితాలు వెలువడ్డాయి ఝరాసంగం మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ ఝరాసంగం మండల్ జనరల్ సెక్రటరీ ఈసీ గా చింతలగట్టు శివరాజ్ అను ఎన్నికయినా సందర్భంగా శుభకాంక్షలు తెలియచేస్తూ మీ మంచి మనసుతో నన్ను ఆశీర్వదిస్తూ శుభకాంక్షలు తెలియ చేసిన నాయొక్క గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, మా ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనాధి కారులు, మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీ నాయకులు, సంఘ నాయకులు, పేరు పేరు నాయొక్క హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మీఅందరి ఆధారన ఆప్యాయత, ప్రేమ ఆశీర్వాదాలు మా పైనా యెల్లవేళలా ఇలాగే వుంచగలరని కోరారు.



# ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి

* కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
* జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి



**రాయపోల్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి** రాయపోల్ మండలంలో భూత్ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగ చేయాలనీ అలాగే కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజలకు ఇచ్చిన అబద్దాల హామీలతో రైతులను, మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగులను మోసం చేసి ఈ రోజు విజయోత్సవ సభలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది అన్నారు బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటే అని ప్రజలను వంచించి అధికారంలోకి రాగానేప్రజా సమస్యలను విస్మరించి పరిపాలన చేయడం ప్రజలందరూ గమనిస్తున్నారు అన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు నెరవేర్చకపోవడంతో రైతులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు రైతు భరోసా రైతు రుణమాఫీ తదితర పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చిగుచెట్టు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూ రెడ్డి గారి విభీషణ్ రెడ్డి,మండల అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, సుకేందర్ రెడ్డి నామసాని స్వామి, కొండారి మహిపాల్ పాల్గొన్నారు

# ఉపాధ్యాయ సమస్యలపై దాటవేత ధోరణిలో ప్రభుత్వం




తపస్ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్

**సిద్దిపేట ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ, వారి సమస్యలను పరిష్కరించకుండా దాటవేస్తూ కాలం గడుపుతుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి భాస్కర దేశ్ అన్నారు. శిశుమందిర్ లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ఉత్సవాలలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి వారిని, ఈ ఉత్సవాల్లో భాగం చేస్తే బాగుండేదని అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజలలో ఉద్యోగ ఉపాధ్యాయులు భాగస్వాములు కాదా అని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం ఉన్న ఉద్యోగుల సమస్యల పట్ల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని అన్నారు. జీవో 317 సమస్య పట్ల పాత జీవోలనే ఇచ్చి వారిని నిరాశపర్చారన్నారు. దీనిపై మంత్రివర్గ ఉప సంఘాన్ని వేస్తే అది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వారి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపలేకపోయిందనీ అన్నారు. అలాంటి సందర్భంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మరొక కమిటీని వేసి లాభం ఏంటని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇంకా ఆర్థిక లోటు పేరుతో ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యాన్ని ఇవ్వకపోవడం పిఆర్సి అమలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులపై చూపెడుతున్న అలసత్వానికి వ్యతిరేకంగా ఈనెల 17న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి రాష్ట్ర బాధ్యులు తిరుపతి జనార్దన్, శ్రీనాకర్ రెడ్డి, నర్సిరెడ్డి మహేందర్ రెడ్డి, శివ జిల్లా బాధ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

* కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07;** ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలలో సన్న రకం వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు ఇస్తానని చెప్పిన మాటకు కట్టుబడి,ఈ వర్షాకాలం రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు అదనంగా 500 రూపాయల చొప్పున అందిస్తున్న ప్రజా ప్రభుత్వం,కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని శివ్వంపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవిన్ గుప్తా అన్నారు, శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ కి కృతజ్ఞతలు తెలిపారు, పంట పండించిన రైతులకు ప్రోత్సాహం అందించాలని ఉద్దేశం తో ఎవరు కష్టపడి పంట పండిస్తారో వారిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో వారికి అదనంగా అందిస్తున్న సన్న వడ్లకు బోనస్ పథకం ద్వారా ఎంతో మంది తమ ఖాతాలలో జమ అవుతున్న డబ్బులను చూసి రైతులు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఏ ప్రభుత్వం కూడా ఇలా కష్టపడి పంట పండించిన రైతులకు ప్రోత్సాహం అందించలేదు అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కొండలకి,గుట్టలకి,పంట పండించని వారికి డబ్బులు ఇస్తే ఇప్పటి ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని వారు అన్నారు,వడ్లు కాంటా పెట్టిన 24 గంటలలో డబ్బులు జమ అవుతున్నవి. ఇలా ఏ ప్రభుత్వము ఎప్పుడు అందించలేదు.అలాగే గత ప్రభుత్వ మాదిరిగా ప్రతి గింజను కొంటామని చెప్పి మధ్యలో కొనుగోలు ఆపేసి రైతులు రోడ్డు మీద పడేసినట్లుగా ఈ మా ప్రభుత్వములో ఎక్కడ కూడా రైతులు రోడ్డెక్కిన దాఖలాలు లేవు,రైతుల పండించిన ప్రతి గింజను కొనేవరకు కొనుగోళ్లు ఆపకుండా రైతులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్న ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతుల పక్షాన, పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

*కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 08;** శివ్వంపేట మండలం చెంది గ్రామానికి చెందిన చాకలి పార్వతమ్మ అనారోగ్యముతో మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాకి చెంది గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమములో మండల సీనియర్ నాయకులు నారాగౌడ్,చెంది గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి,బల్వంత రెడ్డి,సతీష్ గౌడ్,ఆంజనేయులు,భూపాల్ రెడ్డి,బసనగారి కరుణాకర్,రఘుపతి గౌడ్,వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07;** శివ్వంపేట మండల కేంద్రం లోని రాములవారి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామిలకు ఇబ్బంది కలగకుండా బాత్రూల నిర్మాణానికి, పైకప్పు రేకుల కోసం మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధులనుండి 75000 వేల రూపాయలు అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగల లక్ష్మీ నరసయ్య,వంజరి కొండల్,పంబాల సంతోష్,పిఎస్జి యువసేన సభ్యులు అయ్యప్ప స్వామిలు,తదితరులు ఉన్నారు,

## వట్‌పల్లి మండలానికి 108 వాహనం మంజూరు



**అందోలు, డిసెంబరు08 (ప్రజాజ్యోతి):** అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్‌పల్లి మండలానికి 108 వాహనం మంజూరైంది. వట్‌పల్లి మండలానికి అంబులెన్స్ సౌకర్యం ఆదివారం నుండి అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర కు మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట ఇచ్చిన విధంగా నేడు అంబులెన్స్ సదుపాయం మన మండలానికి అందిందని అన్నారు. మంత్రి చొరవతోనే 50 పడకల ఆసుపత్రి కూడా మండలానికి మంజూరైన విషయాన్ని గుర్తు చేసారు నాయకులు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించుటకు మంత్రి చేస్తున్న కృషి పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మంత్రి దామోదర ఆధ్వర్యంలో మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవల మేరకు అంబులెన్స్ సేవలు మండల ప్రజలు వినియోగించు కోవాలని అన్నారు.

## మంత్రి దామోదర్‌ను కలిసిన జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు మాణయ్య

**అందోలు, డిసెంబర్08 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహను ఆదివారం సంగారెడ్డిలోని స్వగృహంలో జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు ఆకుల మాణయ్య కలిసారు. ఈనెల 11వ తేదిన సంగారెడ్డిలోని ఎల్ఎన్ ఫంక్షన్ హాలులో జరిగే తన కుమారుడు రోహిత్, మనీషల వివాహానికి హజరు కావాలని కోరుతూ పెళ్లి పత్రికలను అందజేశారు. తప్పకుండా వివాహం, విందుకు హజరవుతానని మంత్రి తెలిపారు. మంత్రిని శాలువాతో సత్కరించి స్వీటు తినిపించారు. జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఎ.చిట్టిబాబు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. డిఎస్‌పి సత్తయ్య గౌడ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మొహన్‌రెడ్డిలకు కూడా పెళ్లి పత్రికలను అందజేశారు.





## అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రవీణ్ ముదిరాజ్

**అందోలు, డిసెంబర్08(ప్రజాజ్యోతి):** అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రవీణ్ ముదిరాజ్ మరోమారు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రవీణ్ ముదిరాజ్ అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రాజకీయ దురంధరుడు, అందోల్ అభివృద్ధి ప్రదాత, మా గురుతుల్యులు, వైద్యారోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో మరో మారు యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాద్యతలు నిర్వహించే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు. యువకులను ప్రోత్సహిస్తున్న మా అభిమాన నాయకుడి అడుగుజాడల్లో నడుస్తూ అందరి మన్ననలు అందుకునే విధంగా పనిచేస్తామని అన్నారు.

## మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

* టిడిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గం ఝరాసంగం మండల్ కుప్పా నగర్ గ్రామంలో మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ ఇది దేవుని స్థలము మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవునితో ప్రార్థించాలని మసీద్ గురువును కోరారు. రహీముద్దీన్ నూతనంగా మస్జిద్ నిర్మించిన సందర్భంగా వారికి అభినందిస్తూ శాలువా పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ముస్లిం మత పెద్దలు మాజీ సర్పంచ్ ముల్తాని ఖేజార్ ఖాన్ మొహమ్మద్ ఎక్బాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దత్త జయంతి ఉత్సవాలకు శ్రీకారం

* ఆలయంలో శిఖర పూజ



**జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతిన్యూస్)** ఝరాసంగం మండల కేంద్రంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఈనెల 15న శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆదివారం ఆలయంలో శిఖర పూజ నిర్వహించారు. గ్రామస్తులు, మహిళా భక్తులు హనుమాన్ దేవాలయం నుంచి నిండు కలశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని శిఖరాలకు అభిషేకం, పూజలు నిర్వహించారు. జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వారికి ఆశ్రమ పీఠాధి పతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరా నందగిరి పూలమాల శాలలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా ఈనెల 13, 14, 15వ తేదీలలో చండి, దత్త యజ్ఞం కు ఆశ్రమ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దత్త జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆశ్రమ పీఠాధిపతులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## సత్యసాయి మందిరంలో బాల వికాస్ సదస్సు



**అందోలు, డిసెంబర్08 (ప్రజాజ్యోతి):** అందోలు మండలం జోగిపేట పట్టణంలో ఆదివారం బాల వికాస్ సదస్సు నిర్వహించారు. బాలలను చిన్ననాటి నుండి ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించాలనే సంకల్పంతో పట్టణంలోని సత్యసాయి మందిరంలో ప్రతీ ఆదివారం బాలల ఆధ్యాత్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాడ్రన్ చదువులతో పాటు ఆధ్యాత్మికత ఎంతో ముఖ్యమైన అంశమని అన్నారు. ఆధ్యాత్మిక అలవడిన పిల్లలు క్రమశిక్షణతో మెదులుతారని, తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తారని అన్నారు. లౌకిక బావాలతో బాలలు భవిష్యత్తులో సమాజహితులు కాజాలరని సమాజంలో జరుగుతున్న దుర్ఘటనలే ఇందుకు నిదర్శనమని అన్నారు. కుటుంబ విలువలు పెంపొందించట, సమసమాజ స్థాపనలో ఆధ్యాత్మికత కీలక పాత్ర పోషిస్తుందని అందువల్ల ప్రతీ ఒక్కరు తమ పిల్లకు మంచి విద్యతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవరచటం బాధ్యతగా బావించాలని కోరారు. సెలవుల్లో పిల్లలతో కలిసి తల్లి దండ్రులు తమకు నచ్చిన దైవమందిరాలను దర్శించాలని, తద్వారా పిల్లల్లో దైవాసక్తిని పెంపొందించాలని సూచించారు.

# అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి

-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):
పరిగి మండలం ఖుదావంద్పూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి






ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కుదాన్పూర్ ఉపాధ్యాయులు నర్సింలు, ఎండి ఉస్మాన్అలీ, బుచ్చన్న, జాఫర్ పల్లి వెంకటయ్య, రామన్న, సాలెటి వెంకటే, శ్రావణ్, అనంత విద్యాసాగర్, ఎం.వి.ఎఫ్ రాములు, రాములు, బాల్ రాజ్ భీమయ్య, రాజన్న, నర్సింలు, సత్తయ్య, కృష్ణయ్య గ్రామ యువకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్

మోమిన్ పెట్ డిసెంబర్ 8( ప్రజా జ్యోతి):
నూతనంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సతీష్ రెడ్డిని వారి నివాసంలో శాలువాతోసన్మానించి శుభాకాంక్షలు తెలియ చేసిన నూతన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ ఈ ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ఫలితం ఉంటుందని పార్టీ కోసం



యువత కష్టపడాలని కాంగ్రెస్ పార్టీ కూడా యువతకు ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కృష్ణ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మానేయ అభి రాము తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా :ఎమ్మెల్యే శంకర్

### చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):
చౌదరిగూడ మండలం కేంద్రంలో 5 వ సీజన్ చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ కార్ర్యమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గతంలో అభివృద్ధి పనులు





కాగితాలకే పరిమితం అయ్యిందని, ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి జరగలేదు అని పేర్కొన్నారు. కానీ నేడు ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. అతి త్వరలో అన్ని కార్యాలయాలు నిర్మించి మండల వాసుల కష్టాలను తీరుస్తాను అని తెలిపారు. ఉమ్మడి కొందుర్గ్ మండలం ను నియోజకవర్గంలో ఒక గొప్ప,అభివృద్ధి చెందిన మండలాలు గా తీర్చిదిద్దుతాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు,కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఇజాజ్,మాజీ వైస్ ఎంపీపీ చంద్ర బాబు,మాజీ సర్పంచులు బాలరాజు, సలీం,నాయకులు ఖదీర్, పాపయ్య,గోపాల్, శివ,గోపాల్ రెడ్డి,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి విద్యా మందిర్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)
శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్



డివిజన్ పరిధిలో మహర్షి విద్యా మందిర్ 7 డిసెంబర్ 2024న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని జి ఎం సి బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వార్షిక క్రీడా %ద% సాంస్కృతిక దినోత్సవాన్ని జరుపుకుంది. నర్సరీ నుండి %శ××% వరకు 3000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 8000 మంది తల్లిదండ్రులు, అతిథులు హాజరయ్యారు. మహర్షి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ బ్రహ్మచారి డా. గిరీష్ జీ, పాఠశాల ప్రిన్సిపాల్ వసంతి పరశురామన్ మహర్షి విద్యా మందిర్ స్కూల్స్ గ్రూప్ డైరెక్టర్లతో కలిసి ముఖ్య అతిథి జ్యోతి ప్రజ్వలన చేయడంతో కార్యక్రమం



ప్రారంభమైంది. పూజ.స్పోర్ట్స్ ఫ్లాట్‌ను ఎగురవేసిన తరువాత, పాఠశాల ఎన్‌సిసి క్యాడెట్‌ల నేతృత్వంలోని విద్యార్థుల మార్చ్ పాస్ట్‌తో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి, తరువాత ప్రిన్సిపాల్ వసంతి పరశురామన్ స్వాగత ఉపన్యాసం, ముఖ్య అతిథి బ్రహ్మచారి డా.గిరీష్ జి ప్రసంగించారు. మహర్షి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్.ప్రిన్సిపాల్,వసంతి పరశురామన్, ఆమె స్వాగత ప్రసంగంలో, హైదరాబాద్‌లోని మహర్షి విద్యా మందిర్ గత 25 సంవత్సరాలుగా అభివృద్ధి చెందుతున్న కథనాన్ని నాణ్యమైన విద్య క్రమశిక్షణ కోసం పాఠశాల పొందుతున్న ఖ్యాతిని పంచుకున్నారు. మహర్షి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ బ్రహ్మచారి డా. గిరీష్ జీ, క్రమం తప్పకుండా ట్రాన్‌సెన్‌డెంటల్ మెడిటేషన్ యోగా సాధన యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రపంచ శాంతిని సాధించడమే కాకుండా అభ్యాసకులు దాని నుండి పొందగల ప్రయోజనాలను వివరించారు.
కార్యక్రమం ప్రమాణ స్వీకారం, అనంతరం విద్యార్థి మంత్రిమండలి సభ్యుల నేతృత్వంలో క్రీడా జ్యోతి ప్రజ్వలన, రిలే స్వాగత నృత్యం, వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు: స్వాగత నృత్యం, కంజీర నృత్యం, సన్ ఫ్లవర్ డ్రిల్, విద్యార్థులచే యోగా వ్యాయామాలు, రిబ్బన్‌తో కర్ర, ఏరోబిక్స్ డ్రిల్, ఫైర్ డ్యాన్స్, ఆత్మరక్షణ ప్రదర్శన (కలరిప్పయట్టు, మార్షల్ ఆర్ట్స్, సిలంబం, కత్తి. మరియు షీల్డ్), లెజిమ్ డ్రిల్, దేశభక్తి నృత్యం, వందేమాతరం నృత్యం, తిరంగా చీర నృత్యం మరియు గ్రాండ్ ఫినాలేతో తిరంగ జట్టు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న పాఠశాల టాపర్లు, వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను సన్మానించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# పాపిరెడ్డి నగర్ లో మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :
శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని



పాపిరెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 12 సెంటర్ రోడ్డులో శనివారం రాత్రి జరిగిన మినిస్ట్రీస్ మినీ క్రిస్మస్ వేడుకల్లో చర్చి ఫాదర్ ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శాంతికి మారుపేరే క్రిస్మస్ వేడుకలన్నారు. ఈ విధంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర నాయకులను క్రిస్మస్ వేడుకల నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్స్ అలిగశన్, సోలమన్, జైపాల్ రెడ్డి, తెట్టేబావి ఆనంద్, కృపాల్ రెడ్డి, ప్రమోద్, గడ్డం సునీల్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, అహోలియా, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డీ, అశోక్, కమతం లత, కృష్ణా రెడ్డి, ఇబ్రహీద్, రవి మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఉత్సాహంగా పనిచేస్తున్నాం

- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :
గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గత రెండు రోజులుగా కార్యకర్తలు, నాయకులు బస్తీల్లో, కాలనీల్లో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రచారం చేశామన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడలో ఇంటింటికి తిరిగినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవిధంగా అయితే పనిచేశమో అదేవిధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల్లోనే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల్లో సైతం ఒక ఊపును ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, మధు మోహన్, బందిగా బాలనర్సింహా గజనంద్ శేఖర్, జెల్లా శివ,



రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడోత్సవాలు ప్రారంభం

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి
రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఎల్బీ స్టేడియంలో సోనియాగాంధీ



ఛాలెంజ్ ట్రోఫీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అంజన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మరియు తెలంగాణ ఒలంపిక్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు కోశాధికారి ఎం రవి కుమార్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష పల్లెల శ్రీనివాస్ రెడ్డి మరియు కోచులు చంద్రమోహన్ గౌడ్ లింగం గౌడ్ రాజు మొదలగువారు ఎల్బీ స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్వాగతం పలుకుతున్న కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి గోపాల్ ముదిరాజ్ విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాభిమానులు రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు

పటాన్ చెరు/ప్రజాజ్యోతి
పటాన్ చెరు జిహెచ్ఎంసి పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ నూతన పాలకవర్గని కాలనీ నివాసితుల సమావేశంలో కొత్త పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షుడిగా అమరెందర్, జనరల్ సెక్రెటరీగా జనార్ధన్,ట్రెజరీ గా జ్యోషి కుమార్,ఎన్నికయ్యారు వీరు పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు,మహిపాల్ రెడ్డి ఎన్నికైన నూతన కమిటీని సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, భద్రత మరియు నివాసితుల ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు కాలనీ భద్రతను పెంపొందించేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వీధి దీపాల నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణ కు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మాదిరి పృద్వి, రాఘవేందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి,



శ్రీరాములు, అమరేందర్ రెడ్డి, నారాయణ, బలవంత్, తదితరులు పాల్గొన్నారు.

# 126 డివిజన్ జగద్గిరిగుట్టలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శివ నగర్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ



కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి జెండా ఆవిష్కరించి అనంతరం కాలనీ వాసుల సి . సి రోడ్స్ అభివృద్ధి కొరకు తెలుపగ అక్కడి రోడ్లను పరిశీలించి సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సాంబశివరావు, సంతోష్, రామకృష్ణ, జావిద్, రవీందర్, శ్రీనివాస్ చారి, నాగరాజు, మాధవరావు, రాఘవేంద్ర, కుర్మయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, నరేందర్ రెడ్డి బుచ్చిరెడ్డి, రత్నేశ్వరరావు, రత్నకుమారి, అనిత, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వేణు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాయి కృష్ణజా హిల్స్ కాలనీ వాసులకు హన్మంతన్న భరోసా

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి )
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని సాయికృష్ణా హిల్స్



వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి కాలనీ సి . సి రోడ్స్ మరియు ఇతర అభివృద్ధి పనుల కొరకు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 17 వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి, వెంకటేశ్వర్లు, జనార్దన్ రెడ్డి, విజయ్, నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చిన మేకల నగేష్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి) :
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నిర్మించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి



వివేకానంద గౌడ్ కు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను మూడుసార్లు అసెంబ్లీకి పంపినటువంటి నిజాంపేట్ ప్రజలకు ఎల్లకాలం రుణపడి ఉంటానని,నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఎవరు అధైర్యపడవద్దని,బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ ల భవన నిర్మాణాలకు నేను సహకరిస్తానని అదేవిధంగా అధికారులతో సంప్రదింపులు చేసి భవనం నిర్మించి పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కూడా చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలగం చంద్రయ్య, బురికి రాములు,,అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

# ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్ ప్రారంభం

శేరిలింగంపల్లి,డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):
అడ్వాన్స్ క్యాన్సర్, స్కిన్ కేర్ కోసం ఏర్పాటు చేసిన 'పై ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్'ను ఆధ్యాత్మిక గురువు ఆచార్య సత్యనారాయణ కొంపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానికులకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్, సౌందర్య కన్సల్టేషన్లు అందించనున్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నిపుణులు డాక్టర్ భరత్ పటోడియా మాట్లాడుతూ ఈ కేంద్రం అధునాతన క్యాన్సర్ చికిత్స, ప్రీమియం సౌందర్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాదులో ఇది మూడో కేంద్రం అన్నారు. గచ్చిబౌలి, నల్లగండ్లలో రెండు కేంద్రాలు కలవన్నారు. ఈ రెండింటిని ఎయిగ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గతంలో ప్రారంభించారని తెలిపారు. ఈ ఆంకాలజీ సెంటర్ రొమ్ము, ప్రోస్టేట్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, ఇన్ఫ్యూషన్ చైర్స్, ప్రైవేట్ క్యాబిన్లు తదితర అధునాతన మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. ఇవి రోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటాయన్నారు. ఈ కేంద్రంలో అనుభవజ్ఞులైన క్యాన్సర్ వైద్యులు,సర్టిఫికెట్ పొందిన నర్సుల బృందం కలదన్నారు. క్లినిక్ క్యాన్సర్ రోగుల పూర్తి అవసరాలను తీర్చడానికి కీమోథెరపీ, సర్జరీ, రేడియేషన్ థెరపీ, పెయిన్ రిలీఫ్, న్యూట్రిషనల్ కౌన్సెలింగ్, సైకలాజికల్ సపోర్ట్తో సహా అధునాతన క్యాన్సర్ చికిత్సలు వంటి అనేక రకాల సేవలను



అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ శాలిని పటోడియా మాట్లాడుతూ అంబర్ క్లినిక్స్ వ్యక్తిగత సౌందర్య అవసరాలకు అనుగుణంగా ప్రీమియం, అధునాతన కాస్మెటిక్ డెర్మటాలజీ చికిత్సలను అందిస్తుందన్నారు. ఈ చికిత్సల్లో శస్త్రచికిత్స అవసరం లేకుండా ముఖ చికిత్స, ముడతల తగ్గింపు కోసం బోటాక్స్, ఫిల్లర్లు, కొవ్వును తగ్గించడానికి స్కల్ప్టింగ్ టెక్నాలజీలు, అధునాతన లేజర్ టెక్నాలజీతో పచ్చబొట్లు తొలగించడం, మృదుత్వాన్ని మెరుగుపరచడానికి వ్యక్తిగత చికిత్సలు, లేజర్ హెయిర్ రిమూవల్, హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్, పీఆర్పీ/జీఎఫ్సీ వంటి సేవలు ఉన్నాయని చెప్పారు. ప్రత్యేకమైన పరికరాలలో ట్రిపుల్ వేవ్లెంగ్త్ లేజర్, క్రయోలిపోలిసిస్, పెల్విక్ మసిల్ టోన్ టెక్నాలజీలు ఉన్నాయని తెలిపారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు చొప్పదండి విద్యార్థి ఎంపిక

చొప్పదండి ,డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి): ఈనెల 11నుండి పంజాబ్ రాష్ట్రం లోని లూథియానా జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ (అండర్ -17 )కు చొప్పదండి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపికయ్యాడు.తెలంగాణ రాష్ట్ర జట్టు కు చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత



పాఠశాల విద్యార్థి ఎ .అరవింద్( పదవ తరగతి )ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. నవంబర్ 23 వ తేదీన వరంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడ నీ పేర్కొన్నారు. జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొనే అరవింద్ , ఇతనికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు అరవింద్ కు ఆర్థిక సాయం అందించిన పాఠశాల ఉపాధ్యాయులు యు .జలపతి, పి .పుష్పలత, టి. శ్రీవిద్య లను ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు విద్యార్థిని అభినందించారు.

## ప్రభుత్వ ఆదేశాలతో సీఎం కప్ పోటీలు

చొప్పదండి, డిసెంబర్ 8 ( ప్రజా జాతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు తెలిపారు. స్థానిక బాలుర జెడ్ పి హెచ్ ఎస్ లో ఈనెల 10వ తేదీ నుండి 12 వరకు పోటీలు జరుగుతాయని చెప్పారు. పదో తేదీన పురుషులకు, 11వ తేదీన మహిళలకు పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. వాలీబాల్, కోకో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికలు జరుగుతాయన్నారు. గ్రామస్థాయిలో ఎంపిక అయినవారు పంచాయతీ కార్యదర్శి ద్వారా వివరాలను ధ్రువీకరించుకొని మండల స్థాయి ఆటల పోటీలకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు.

## యాసంగిలో రైతులందరు సన్నవడ్లు సాగుచేయాలి

మెట్ పల్లి, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి : రైతులు సన్నపు వడ్లు పండించి 500 రూపాయల బోనస్ పొందాలని మెట్ పల్లి మార్కెట్



కమిటీ చైర్మన్ కూనగోవర్ధన్ రైతులను కోరారు. రైతులు ఎలాంటి సందేహం లేకుండా సన్నపు వడ్లు సాగుచేయాలనీ సన్నపు వడ్లు కు 500 రూపాయల బోనస్ నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, డిమాండ్ ఉన్న సన్నపు వడ్లు సాగుచేసి లాభసాటి దిగుబడులు పొందాలని రైతులను కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందేమారుతీ, మెట్ పల్లి మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఖుతుబొద్దీన్, జాఫర్, కాటి పెల్లి మహేష్, గోల్కొండ ప్రవీణ్, అమ్ముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రెడ్డి ఐక్యవేదిక సంఘం..

చిగురుమామిడి డిసెంబర్ 08(ప్రజాజ్యోతి) :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల రెడ్డి సంఘము ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబుపేట గ్రామానికి చెందిన కాంతాల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి పుష్పలత అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని,ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన కూతురు శ్రీపతి రెడ్డి కుటుంబాన్ని రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోటు



మల్లారెడ్డి, రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు.వారి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్నికల్పించాలని కోరారు.ఈ పరామర్శలో రెడ్డి ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి,మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,మండల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి కొండాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంధి రాజిరెడ్డి,నవాబుపేట గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, నందికొండ మల్లారెడ్డి,జంగా రాజిరెడ్డి, కాంతల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రిపద చూర్ణం పుస్తకం ఆవిష్కరణ

హుజురాబాద్, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి : హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జంతు శాస్త్రము అధ్యాపకులు పున్నం చందర్ నాగమల్ల రచించిన త్రిపద చూర్ణం పుస్తకం ఆదివారం రోజున కరీంనగర్



లో ఐఎంఎ భవన్ లో ఆవిష్కరించారు. భవాని సాహిత్య వేదిక వైరాగ్యం ప్రభాకర్, కవి, రచయిత మౌన, మల్లిక్, హాస్య బ్రహ్మ శంకర్ నారాయణ ఆధ్వర్యంలో త్రిపద చూర్ణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పుస్తక రచయిత పున్నం ఛందర్ ను ఘనంగా సత్కరించారు. పున్న%శీ% చందర్ గతంలో 108 ఆటవెలది పద్యాల తో పున్నం శతకం పుస్తకం ను కరోనా కాలంలో విడుదల చేయడం జరిగింది. ఇప్పటి వరకు దాదాపుగా 150 కి పైగా వచన కవితలు,వివిధ అంశాల గురించి రచనలు, కవితలు రాశారు. పున్న%శీ% చందర్ మాట్లాడుతూ... తెలుగు సాహిత్యం పట్ల రాసినందుకు పురస్కారముల, అవార్డులు రాష్ట్రీయ, జాతీయ స్థాయి లో అందుకున్నానని తెలిపారు. తెలుగు భాషా, సంస్కృతిని కాపాడుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, అధ్యాపకులు పున్నం చందర్ ను అభినందించారు.

# లక్షలు వెచ్చించారు... లక్షణంగా వదిలేశారు..

### కోట్లాది రూపాయలు నేలపాలు

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన రైతు బజార్

- నిర్మాణ దశలో నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్
- రోడ్లపైనే క్రయవిక్రయాలు
- పట్టించుకోని పాలకవర్గం, అధికారులు

**లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతుబజార్ ను లక్షణంగా వదిలేశారు. ఎండకు ఎండుతూ... వాన కు నానుతూ... రోడ్లపైనే క్రయవిక్రయాలు చేస్తున్న వారి బాధలు నాయకులకు పట్టవా.. నిత్యం రద్దీగా ఉండే రోడ్ల పైన చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను నిర్వహిస్తుండడంతో రోడ్లు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ కూరగాయల వ్యాపారుల కోసం హుజురాబాద్ నడిబొడ్డున 1.26 కోట్ల వ్యయంతో రైతు బజార్ నిర్మించారు. కానీ, ఆ ప్రదేశంలో కూరగాయల వ్యాపారులు ఎవరు క్రయవిక్రయాలు చేపట్టకపోవడంతో రైతు బజార్ నిరుపయోగంగా మారింది. రోడ్ల పైన డేరాలు కట్టుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయల విలువచేసే ప్రభుత్వ నిధులు బూడిదలో పోసిన పన్నీరుగా మారిపోయింది.**

హుజురాబాద్, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి : సుమారు 100 మంది వ్యాపారులు వ్యాపారం చేసుకునే విధంగా రైతు బజార్ నిర్మాణం చేసినప్పటికీ అక్కడ వ్యాపారులు తమ



రోడ్లపై క్రయవిక్రయాలు చేపడుతున్న దృశ్యం

దందాను కొనసాగించకపోవడంతో రైతు బజార్ నిరుపయోగంగా మారింది. రైతు బజార్ నిరుపయోగంగా మారడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. దీంతో చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలకు ఇబ్బందిగా మారింది. అయినప్పటికీ అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

### - రోడ్లపైనే క్రయవిక్రయాలు

రోడ్ల పైన కూరగాయలు అమ్ముతూ ఇబ్బంది పడుతున్న వారి సమస్యను గుర్తించి కూరగాయల వ్యాపారుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి రైతు బజార్ నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తయి నాలుగేళ్ల క్రితం అప్పటి మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కొద్దిరోజుల పాటు రైతు బజార్ లో క్రయవిక్రయాలు జరిగినప్పటికీ ప్రస్తుతం రైతు బజార్ లో ఎలాంటి క్రయవిక్రయాలు జరపడం లేదు. రోడ్ల పైన డేరాల కట్టుకొని, తోపుడుబండ్లపై వ్యాపారాలు చేస్తుండడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారానికి ఒకసారి నిర్వహించే సంత సైతం రోడ్లమీద నిర్వహించడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హుజురాబాద్ కు నిత్యం వందలాది మంది వస్తూ పోతుంటారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు పట్టణ ప్రజలు హుజురాబాద్ మార్కెట్ కు వస్తుంటారు. మార్కెట్ రోడ్ల పైన నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. జమ్మికుంట రోడ్డు, మున్సిపాలిటీ కార్యాలయం రోడ్లలో ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు బజార్ లోనే మార్కెట్ నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### - నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం

అత్యంత ప్రతిష్టాత్మకంగా హుజురాబాద్ ప్రాంత ప్రజలకు అన్ని సౌకర్యాలతో పట్టణ నడిబొడ్డున బస్టాండుకు సమీపంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను కూల్చివేసి అదే స్థానంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను చేపట్టారు. అత్యంత విలువైన స్థలంలో కూరగాయల, చికెన్, మటన్ చేపల విక్రయాలను ఒకే వద్ద విక్రయించే విధంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసి నిర్మాణం చేపట్టినప్పటికీ అది మధ్యలోనే నిలిచిపోయింది. 4. 25






ఖాళీగా ఉన్న రైతు బజార్

కోట్ల వ్యయంతో సుమారు 108 మంది వ్యాపారాలు చేసుకునే విధంగా స్టాళ్లను నిర్మాణం చేపట్టారు. నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను నిలిపివేశారు. ప్రజా ప్రతినిధులు వచ్చినప్పుడు సేద తీరేందుకు ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను కూల్చివేసి చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మధ్యలోనే ఆగిపోవడంతో అటు గెస్ట్ హౌస్ లేక, ఇటు మార్కెట్ లేక రెంటికి చెడ్డ రేవడిగా మారింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పునరుద్ధరించాలని, లక్షల రూపాయలతో నిర్మించిన రైతు బజార్ ను పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### - అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా రైతు బజార్

లక్షల రూపాయలు ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన రైతు బజార్ నిరుపయోగంగా మారడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పట్టపగలే రైతు బజార్ లో మద్యం సేవిస్తున్నారు. రాత్రివేళలో మద్యం, గంజాయి సేవిస్తూ చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా రైతు బజార్ మారిందని పలువురు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దుండగులను శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

### - మార్కెట్ సమస్యను పరిష్కరించాలి
### - మంద రాజు, వినియోగదారుడు



నిత్యం హుజురాబాద్ కు వేలాదిమంది వివిధ పనుల నిమిత్తం వస్తువు పోతుంటారు. హుజురాబాద్ కు వచ్చిన సమయంలో కూరగాయలు కొనేందుకు వెళుతుంటారు. హుజురాబాద్ లో రైతు బజార్ నిర్మాణం పూర్తయినప్పటికీ అక్కడ కూరగాయలను అమ్మడం లేదు. రోడ్ల పైన విక్రయిస్తుండడంతో వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్ సమస్యను పరిష్కరించాలి.

### - కాంట్రాక్టర్ ఇష్టారీతిన నిర్మాణం
### - గోస్కుల వెంకన్న, హుజురాబాద్ మార్కెట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు



హుజురాబాద్ రైతు బజార్ నిర్మాణంలో కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు నిర్మాణం చేయడం వల్లే నిరుపయోగంగా మారింది. సుమారు 300 మంది వ్యాపారులు, రైతులు ఉండగా కేవలం 78 మంది మాత్రమే అమ్ముకునే విధంగా రైతు బజార్ నిర్మాణం చేపట్టారు. నిర్మాణం సైతం ఇరుకుగా ఉండటంవల్ల ఆ ప్రదేశంలో వ్యాపారం చేసేందుకు వీలు ఉండడం లేదు. కేవలం 78 స్టాళ్ళ నిర్మాణం చేపట్టడంతో మిగతావారు రోడ్లమీద బస్టాండ్ కు సమీపంలో, సూపర్ బజార్ రోడ్డులో, జమ్మికుంట ప్రధాన రహదారిపై విక్రయాలు చేపట్టడంతో రైతు బజార్ లో కూరగాయలు కొనేందుకు ప్రజలు ఎవరు రాకపోవడంతో ఆర్థికంగా చితికిపోయాం. తప్పని పరిస్థితిలో మున్సిపల్ సమీపంలోని రోడ్లపై వ్యాపారాలు చేస్తున్నాం.

### - బస్టాండ్ సమీపంలో మార్కెట్ నిర్మిస్తే ఉపయోగకరంగా ఉంటుంది
### - గోస్కుల వేణుగోపాల్, మార్కెట్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి



రైతు బజార్ బస్టాండ్ నుండి దూరంగా ఉండడంతో వినియోగదారులు కూరగాయలు కొనేందుకు రావడం లేదు. దీంతో బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న రోడ్లపై కూరగాయల క్రయవిక్రయాల చేపడుతున్నాం. బస్టాండ్ సమీపంలోని బిసి బాలుర, బాలికల వసతి గృహాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయని ఆ ప్రదేశంలో మార్కెట్ నిర్మాణం చేపడితే ప్రజలకు, వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ విషయంపై దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి.

## అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుల అన్నదానం

### మెట్ పల్లిలో మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషా

మెట్ పల్లి, డిసెంబర్ 8,ప్రజా జ్యోతి: మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం సోదరుడు పాషా . మెట్ పల్లి పట్టణంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచాడు మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా, మెట్ పల్లి పట్టణంలోని టీపీసీసీ డెలికేట్ మెంబర్ కల్వకుంట్ల సుజితరావు. మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు పలువురు అయ్యప్ప స్వాములకు, భక్తులకు కులమతాలకు అతీతంగా అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. ఖుతుబొద్దీన్ పాషా దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనుకుంటున్నానని, ఆ కోరిక నేడు నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు అయ్యప్ప స్వాములు. మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు.. ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే



అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, కల్లెడ గంగాధర్ సాగర్ అమ్ముల పవన్ భరత్ మహబూబ్, అన్వర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధితోనే సమాధానం చెబుతాం

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , డిసెంబర్ 8(ప్రజాజ్యోతి):



రామగుండం నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి తోనే విమర్శలకు సమాధానం చెబుతానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు.ఆదివారం రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ 38వ డివిజన్ లో పైలట్ ప్రాజెక్టు కింద మేజర్ గా జరుగుతున్న నాలా పనులను కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో మార్పు మొదలైందని,25 సంవత్సరాలుగా ఈ పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు లేక చెత్తాచెదారం కురుకుపోయి చెడు వ్యర్థాలతో దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యేవారని గుర్తు చేశారు.రోడ్ల నిర్మాణం వెడల్పు లైటింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేయలేదని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు రూ.500 కోట్లు మంజూరు కాగా 2వందల 80 కోట్ల వ్యయం తో టెండర్లు పూర్తయి పనులు ప్రారంభమయ్యాని తెలిపారు.మొదటి సంవత్సరకాలంలో నిధులు సమకూర్చి టెండర్లు పూర్తి చేశామని,ద్వితీయ సంవత్సరం ఆదర్శవంతంగా అద్భుతంగా నియోజకవర్గానికి పూర్వ వైభవంతో పాటు ఈ ప్రాంతంలో అనేక సదుపాయాలు విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు.నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న తమకు ప్రజలందరు సహకరించాలని కోరారు.

## సిరిసేడులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ, అ'పూర్వ' సమ్మేళనం

**20 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు**

**గత స్మృతులతో ఆనందోత్సాహాల మధ్య గడిచిన స్నేహబంధం**

ఇల్లందకుంట,డిసెంబరు08,ప్రజాజ్యోతి : ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు...2003-04 సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న కళాశాల కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత



విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.. నాటి పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించి జ్ఞాపకలను అందజేశారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం పాఠశాల లో బోధించిన తమని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు... తమ వద్ద క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి ఇతరుల కు సహాయం చేసే గొప్ప స్థాయిలో నిలబడినందుకు ఆనందంగా ఉందని విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదించారు... అనంతరం ఉపాధ్యాయుల చేత పూర్వ విద్యార్థులు మెమొంటో అందుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడానికి కృషిచేసిన నహీం పాషా, సురేష్,లను విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు...ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు మధునయ్య,లక్ష్మయ్య, జగన్మోహన్ రెడ్డి, , తిరుపతి, సర్వోత్తమ్ రెడ్డి, వేణు, శ్రీను ,పూర్వ విద్యార్థులు నహీం పాషా, సురేష్, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేష్,గణపతి రాజు,రాములు, మహేందర్,స్వర్ణలత, మాలతి,రజిత,మమత పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఘనంగా సాయిబాబా రథోత్సవం

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 8(ప్రజాజ్యోతి ) :
భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయి మాలదారులచే రథోత్సవం బాబా మందిరము లో ఆదివారం కన్నుల పండగల వైభవంగా సాయి నామస్మరణంతో సాగింది. బాబా ఆలయం నుండి ఊరేగింపుగా బాణసంచాతో



గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. బాబా మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో సాయి నామ జపం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం సాయిబాబా మాల వేసుకునే భక్తుల ప్రత్యేక ఊరేగింపు ఒంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం తో పాటు మాల ధరించిన బాబా భక్తులకు నిత్య అన్నదాన అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా హబీబ్ అల్లా బేగ్

లక్ష్మీదేవి పల్లి / డిసెంబర్ 8 ( ప్రజాజ్యోతి) :
తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫరూక్ అహ్మద్ ఆదేశానుసారం ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం రైతువేదిక దగ్గర జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల అధికారిగా షేక్ రాజా సాహెబ్ వ్యవహరించారు. ముఖ్య అతిథిలుగా షేక్ సైదులు, సాధిక్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జిల్లా అధ్యక్షుడుగా హబీబ్ అల్లాబేగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముంతాజ్ ఆలీ, కోశాధికారిగా షేక్ యాకుబ్ లతో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎండీ గౌస్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండీ. యాకుబ్ పాషా, జాని మియా, మహిళా ఉపాధ్యక్షురాలుగా రఫీయా సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షేక్ రెహానా, ముస్తఫా, సుధాకర్, ఖాన్, గౌరవ సలహాదారుడుగా ఎండీ. యాకుబ్ పాషాలను ఎన్నుకున్నారు.




## కల్తీ నర్సయ్య చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వితరణ

ఇల్లందు / డిసెంబర్ 8 ( ప్రజాజ్యోతి) :
కల్తీ నర్సయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఎల్లాపురం గ్రామంలో జోగ పొట్టెమ్మ కుటుంబానికి డా. చీమల కోటేశ్వరమ్మ బియ్యం, నిత్యావసర సరుకులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరమ్మ మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి తమవంతు సాయం చేస్తానని



పేర్కొన్నారు. తన తండ్రి పుట్టిన ఊరిలో సేవ చేయడం అదృష్టమన్నారు. నిత్య కష్టాల్లో ఉండే ప్రజలకు కల్తీ నర్సయ్య చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్తీ గంగరాజు, మాడె రామ కోటేష్, కల్తీ వసంత కుమారి, పుల్స%శీ% రవి కుమార్, ఎల్లా పురం గ్రామస్తులు మోకాళ్ళ కృష్ణ, పొడుగు నరసింహారావు, కుంజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

### గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలి
### సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్ నియామకం

పాల్వంచ/ డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా గుగులోత్ భద్రు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్,



తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గోపి రాథోడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా బానోత్ శ్రీనివాస్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని, ముఖ్యంగా వారి రక్షణ చట్టాలైన 1/59,1/70, పీసా చట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తి హక్కుల గిరిజనులకు దక్కేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాలని అన్నారు. ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్, జిల్లా నాయకులు ప్రతాప్ నాయక్, శ్రీకాంత్ నాయక్, బానోత్ వీరేందర్ కుమార్, నునవత్ రాజా తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతి

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 8(ప్రజాజ్యోతి ) :
భద్రాచలం పట్టణంలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని బహుజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.... పట్టణంలో అనేక సంవత్సరాలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు సొంత ఇల్లు లేక అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో జీవనానికి కొనసాగిస్తున్నారని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు దక్కుతాయని ఆశతో ఉన్నవారికి నిరాశ మిగిలిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన పేదల సొంతింటి కల నెరవేరుతుందని అనుకునే లోపే మరల భంగపాటు జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మనుబోతుల చెరువు ప్రాంతంలో నిరుపేదలు తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకున్నప్పుడు అప్పటి తహసిల్దార్ గారు ఆర్డీవో గారు ఇచ్చిన హామీలను కూడా పట్టించుకోక పోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పేదలు తమకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అమర నిరాహార దీక్ష చేసిన సందర్భంలో అప్పటి ఆర్డీవోతో మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా వివరణ అడగడంతో సొంతిల్లు లేని నీరు పేదలకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన వారికి ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడంతో గతంలో ఎమ్మార్వో ఆర్డీవో మాకు ఇచ్చిన హామీలనునెరవేర్చాలని,భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి వినతిపత్రం అందించడం జరిగింది అని



తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే , కాంగ్రెస్ ప్రభుత్వం సొంత స్థలం లేనటువంటి మాలాంటి నిరుపేదలకు స్థలం ఇప్పించి, ఇందిరమ్మ ఇల్లు వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షులు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గడ్డల కృష్ణ వేణి, మహాజన మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షురాలు కుంచర్ల కుమారి, మండల నాయకులు ఉషారాణి, దుబ్బికుంట మేరీ, పెద్దింటి లలిత కుమారి, రావుల నిర్మలమ్మ, కోట కల్యాణి, స్వాతి, పార్వతి, రహీమా, కృష్ణ వేణి, సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెప్రగతితోనే దేశ అభివృద్ధి సాధ్యం

### - ఎమ్మెల్యే కోరం కనకయ్య - పలు గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన

టేకులపల్లి/ డిసెంబర్ 08 ( ప్రజాజ్యోతి) :
టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించి సీసీ రోడ్డు, డ్రైనేజీ



నిర్మాణ పనులకు శంకుస్థాపన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండలంలోని 11 పంచాయతీలలో రూ .1.63 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులకు ఆయన శంకుస్థాపన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులను ఆదేశించారు. పాత తడికలపూడి, స్టేషన్ తడికలపూడి , ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, చింతలంక, తొమ్మిదో మైలు తండా, బేతంపూడి, సామ్య తండా, బోడు, పాతర్ల గడ్డ, బండ వారి గుంపు, మొక్కం పాడు, తదితర గ్రామ పంచాయతీలలో రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ తో పాటు , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాలలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది అదేవిధంగా రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు , ఇందిరమ్మ ఇల్లు , పింఛన్లు అందజేస్తామన్నారు. పల్లె ప్రగతితోనే దేశాభివృద్ధి సాధ్యమని మారుమూల ప్రాంతాలను సైతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి



చెందాలి అన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, స్పెషల్ ఆఫీసర్ ముత్తయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, మాజీ ఎంపీపీ బానోత్ మౌనిక, బానోత్ శంకర్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్, ఇస్లావత్ రెడ్యా నాయక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పోషాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, నర్సింగ్ లక్ష్మయ్య, చందర్ సింగ్, ఈశ్వర్, పవన్, గణేష్ ఇతర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి
### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్

టేకులపల్లి/ డిసెంబర్ 08( ప్రజాజ్యోతి) :
సమగ్ర శిక్షా ఉద్యోగులు గత మూడు రోజులుగా భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో చేస్తున్న రిలే నిరసన దీక్ష చేపడుతున్నారు. ఆదివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ పాల్గొని వారికి మద్దతును, సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని,ఈ లోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, వారి యొక్క ప్రధాన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు వారి యొక్క పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ,రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలు ఆ పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమైన విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో, పాఠశాల విద్యా బలోపేతంలో తమ వంతు పాత్రను పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షా శిబిరంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా ఎస్ఎస్సి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య, ప్రధాన కార్యదర్శి చందు భట్టు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సిద్దు, ముఖ్య సలహాదారు వనమా సురేష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలి

### గిరిజన ప్రాంతాల వ్యవసాయ అభివృద్ధికై జీవో నెంబర్ 3ను పునరుద్దించాలి

టేకులపల్లి/డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గోదావరి నీళ్లకై , సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు నుంచి భద్రాచలం కు చేపట్టిన పాదయాత్ర టేకులపల్లి చేరుకుందని తెలిపారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివనాయక్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని, నీటి వసతి అందుబాటులో లేక చాలామంది రైతన్నలు వర్షం మీద ఆధారపడి పండించే పంటలను గిరిజన రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ రైతులకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లను అందించి గిరిజన రైతులను వ్యవసాయం రూపంలో అభివృద్ధి చెందేలా చేయాలని గిరిజన అభివృద్ధి కోసం ఈ పాదయాత్ర చేస్తున్నామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లను , నీటి సదుపాయం లేని ప్రాంతాలకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. 5 వ, 6 వ షెడ్యూల్ గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 3 ను పునరుద్దించి చట్టబద్ధత కల్పించి 100% ఏజెన్సీ గిరిజనులకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు పాల్గొన్నారు.



## శాంతి సుస్తరితకు తోడ్పాటు అందించాలి

చంద్రుగొండ/ డిసెంబర్ 8( ప్రజా జ్యోతి): దేశంలో శాంతి సుస్థిరతకు తోడ్పాటు అందించాలని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు ఖలీదు ముబసిరూస్ తెలిపారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల జమాత్



సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో అశాంతిని తొలగించి శాంతి కు తోడ్పాటు అందించాలని జమాత్ సభ్యులను కార్యకర్తలను సానుభూతిపరులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఫారుక్ యాజిదాని, జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్, మండల అధ్యక్షులు ఎండి షబ్బీర్ హుస్సేన్, జమాత్ సభ్యులు మౌలాలి, మస్తాన్, అష్రఫ్ , మూర్తుజ, నాగులు మీరా , రబ్బాని, అల్తాఫ్ , ఆసిఫ్ పాషా, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 08(ప్రజాజ్యోతి ) :
రాష్ట్రంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘం నాయకులు కడియం రామాచారి,తాళ్ల రవికుమార్, బండ నాగేశ్వరరావు, అనుకోజు నరసింహ



చారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలోని వీర బ్రహ్మంగారి కళ్యాణమండపంలో జరిగిన బిసి ఐక్యవేదిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఈ 75 సంవత్సరాలనుండి బీసీ లకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకు రాజకీయ పార్టీలు సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ స్కీంను వెంటనే తొలిగించాలని దీనివల్ల బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బోలిశెట్టి రంగారావు, కోపనాటి శాంతారావు, కొమ్మనాపల్లి రమణ,ఏకుల రామచంద్రరావు, ఆనుమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపాలెం మండలంలో టిడిపి సభ్యత నమోదు

రఘునాధపాలెం ప్రజా జ్యోతి
ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో ఉపసర్పంచ్ నల్లమోతు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కల్పించిన ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉపయోగించుకుని వంద రూపాయల సభ్యత్వ నమోదు తో రెండు సంవత్సరాల పాటు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందాలని కోరారు ఖమ్మం పార్లమెంటు



పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని తెలియజేశారు గ్రామాలలో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు నమోదు కార్యక్రమంలో నాయకులు గుత్తా సీతయ్య వద్దె%శీ%.విజయ్,గ్రామ నాయకులు తుమ్మలపల్లి నాగేశ్వరరావు మోత్కూరి వెంకటేశ్వర్లు మాటేటి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం లో ఘనంగా ప్రారంభమైన స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ పోటీలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ గా డాక్టర్ కుసుమరాజు రవి కుమార్ ఆధ్వర్యంలో స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ 6 నిర్వహిస్తున్నఈ క్రీడలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ రావు, జనరల్ సెక్రటరీ డాక్టర్ జగదీష్, డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ ఎం జీవి ప్రవీణ్, డాక్టర్ ఆర్ రవి కుమార్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్, డాక్టర్ నందనందన్, డాక్టర్ గోపగాని సురేందర్, డాక్టర్ రాజ్ కుమార్, ఖమ్మం నగరంలోని ప్రముఖ డాక్టర్లు హాజరైన ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ రావు జ్యోతి ప్రజ్వలన చేసిన తర్వాత జాతీయ గీతం ఆలపించి తర్వాత క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా నారాయణ రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని ప్రయివేటు హాస్పిటల్ స్టాఫ్ అందరిని ఐక్యం చేసే పనిలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడలు ఖమ్మం వైద్య రంగానికి మంచి పరిణామమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఐక్యత తో పనిచేసేందుకు స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ కు ఖమ్మం ఐఎం పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు. స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. కుసుమరాజు రవి కుమార్ మాట్లాడుతూ ప్రయివేట్ హాస్పిటల్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి ఆయమ్మ నుండి మొదలుకుని మేనేజర్ స్థాయి ఉద్యోగి వరకు ఐక్యమత్యమే లక్ష్యంగా ఈ అసోసియేషన్ ఏర్పడిందని అన్నారు.



2017 లో ఏర్పడిన ఈ సంస్థ ఇప్పటి వరకు 5 దఫాలుగా క్రీడలు నిర్వహించుకుని 6 వ దఫా ఇప్పుడు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్రీడలు నిర్వహించుటకు ఆర్థికంగా, హార్దికంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతున్నామని అన్నారు. ఈ విదంగా సేకరించిన విరాళాల ద్వారా క్రీడలు నిర్వహించడం కాకుండా మెడికల్ ఫిల్డ్ లో పనిచేసే నిరుపేద కుటుంబాలకు నిరుపేద పిల్లల చదువుల కోసం మరియు అనారోగ్యంతో బాధపడే వారికి ఆర్థిక తొడ్పాటుకు ఉపయోగిస్తున్నామని అన్నారు. అలాగే మొన్న ఖమ్మం నగరానికి వచ్చిన మున్నేరు వరదబాధిత మెడికల్ స్టాఫ్ కుటుంబాలకు కూడా ఆర్థికంగా, వస్తురూపేణా సహకరించడం జరిగిందని అన్నారు. అలాగే రాబోయేరోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ఈ అసోసియేషన్ ద్వారా నిర్వహిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు జాగర్లమూడి ప్రసాద్ , విష్ణు,నరేష్, గౌస్ పాషా, సాధిక్, హమీద్, అర్కా వెంకట్, వీర కుమార్, వెంకట్, శ్రావణ్, నరేష్,సుధీర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోకి మరో భారీ పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఆరు కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. ఏరో ఈ జాబితాలో స్పేస్ డిఫెన్స్ పాటు పలు కంపెనీలు ఉన్నాయి. ఎంవోయూలు కుదుర్చుకున్న వెంటనే ఆయా కంపెనీలు పనులు ప్రారంభించనున్నాయి. రెండు మూడు నెలల్లోనే పనులు మొదలుకానున్నాయి. దీంతో వందలాది మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. పలు సంస్థలు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు కూడా శిక్షణ ఇచ్చేందుకు సంస్థల ఆసక్తి చూపుతున్నాయి. ఈ ఎంవోయూలతో రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన లక్షలాది మంది విద్యార్థులు, యువతను సిద్ధం చేయవచ్చు.ఆదివారం నుంచి 'మీ సేవ'లో మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇక 'మీ సేవ'ల కోసం కొత్త మొబైల్ యాప్‌ని మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు.



ఈ యాప్ ద్వారా 250లకు పైగా సర్వీసులు లభ్యం కానున్నాయి. ఈ యాప్‌లో సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక సేవలు అందుబాటులోకి వచ్చాయి. వృద్ధులు 'మీ సేవ' యాప్ ద్వారా కాల్ సెంటర్‌కి ఫోన్ చేసి సేవల పొందే అవకాశం ఉంటుంది. దీంతో మీ సేవ సెంటర్‌కు వెళ్లకుండానే ప్రత్యేక ఆప్షన్ల ద్వారా సేవలు పొందవచ్చు. ఇక 'మీ సేవ' పొందేందుకు వీలుగా కియోస్క్ మెషీన్స్ కూడా ఏర్పాటు కానున్నాయి. ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్, బస్టాండ్, షాపింగ్ మాల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, సెక్రటేరియెట్ వంటి పలు ప్రాంతాల్లో కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేయనున్నారు. కియోస్క్ మిషన్ల ద్వారా మీ సేవలో ప్రభుత్వ అందించే అన్ని సేవల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

## రేషన్ కార్డ్ దారులకు త్వరలో సన్న బియ్యం

### ఈ నెల 28 నుంచి ప్రజాపాలన పేరుతో గ్రామ సభలు
### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమ లుకు కసరత్తు చేస్తోంది. అయితే.. ఆరు గ్యారెంటీల అమలు కోసం ఈ నెల 28 నుంచి ప్రజా పాలన పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తు న్నామని,మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు ప్రకటిం చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అన్ని రంగాలను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వము తెలంగాణను 10 ఏళ్లు నిర్లక్ష్యం చేశారని, విమ ర్శించారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాదు ఇప్పుడు టాప్ లో ఉందన్నారు..






## ఘనంగా 300 మంది దళిత సామాజిక వర్గానికి చెందిన ముత్తైదువలకు సువాసినులకు పాదపూజ

### తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ

బషీరాబాద్ డిసెంబర్ 08(ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన శ్రీ మానికేశ మహసంస్థానము పీఠాధిపతి తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అయిన పరమ పూజ్య శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ ఆధ్వర్యంలో తాండూర్ తులసి గార్డెన్ లో ఆదివారం రోజు సమానత్వమే -సనాతన ధర్మం దళిత సామాజిక వర్గానికి చెందిన 300 మంది మహిళలకు వస్త్రాలు ముత్తైదువులకు సువాసినూలకు ఘనంగా పాదపూజ చేయడం జరిగింది. ఈ సందర్భంలో శంకర్ స్వామీజీ మాట్లాడుతూ ముఖ్యంగా స్త్రీలను దేవత స్వరూపాలుగా గౌరవించాలని మన సనాత ఋషులందరూ స్పష్టంగా పేర్కొన్నారు అన్నారు. ఆధునిక కాలంలో మహాత్మా బసవేశ్వరులు వీరబ్రహ్మేంద్రస్వామి కూడా అసమానతలు తొలగించడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు 300మంది దళిత మహిళలకు పాద పూజ, వస్త్రాలు, పంపిణీ చేయడంతో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సనాత ధర్మంలో కులభేద లేకుండా, జాతిభేదాలకు తావు లేదని సర్వ సమానత్వమే సనాత ధర్మం అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్ బాగయ్య, శ్రీమన్ దేవ్ జి రావత్ , పరమాత్మ నందగిరి స్వామీజీ, ఇతర స్వామేజీలు , భక్తులు సంఘపరివార కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## నా నెంబర్ 11..

మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి పేర్కొన్నారు.. శక్తివంచన లేకుండా ప్రజలకు అండగా ఉంటానంటూ వివరించారు.. ఏడాది పాలనపై మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలు తీర్చడంలో సఫలమయ్యామని పొంగులేటి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతోనే కొన్ని హామీలు అమలు చేయలేదన్నారు.. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత అస్సలు లేదని పేర్కొన్నారు.. కావాలనే.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని.. టీవీ9 కాంక్లేవ్‌లో మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు.సునీల్ కనుగోలును కలవడానికి వెళ్లానని.. లిఫ్ట్ దగ్గర అదానీని కలిసిన మాట వాస్తవమంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదానీ విషయంలో రాహుల్ మాటే మా మాట అంటూ పొంగులేటి పేర్కొన్నారు. అన్ని విషయాల్లో.. ప్రధాన ప్రతిపక్షం కన్ఫ్యూజన్‌లో ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఏడాదిగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం.. అప్పులపై శ్వేతపత్రం విడుదలకు సిద్ధంగా ఉన్నామన్నారు.. ధరణి విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలు రిపీట్ చేయబోమన్నారు..

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సత్కరించిన డా.కోట రాంబాబు

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సందర్భంగా ఆదివారం ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్



కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ్మినేని కృష్ణ, కిలారు మనోహర్, దొడ్డ నాగేష్, హిమామ్,డా. రాజశేఖర్ గౌడ్, శ్రావణ్, అశోక్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.











Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

# బుద్ధుడి మార్గమే మానవ కళ్యాణ మార్గం...

* 68వ ధర్మచక్రం పర్యావర్తన దివస్
* తేజ్వాన్ బుద్ధ విహార్ లో ప్రవచన కార్యక్రమం



**వాంకిడి, డిసెంబర్08( ప్రజా జ్యోతి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని మనిషి జీవనంలో సుఖమయ జీవితం గడపడానికి బుద్ధుడి మార్గమే మానవ కళ్యాణ మార్గమని మహారాష్ట్ర లోని నాగపూర్ మహా థేరో సమనాథ్,భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్లు పెర్గొన్నారు.ఆదివారం వాంకిడి మండల కేంద్రాల్లో నిర్వహించిన 68వ ధమ్మ చక్ర ప్రవర్తన దివాస్ కార్యక్రమంలో ముఖ్య అధిదులుగా పాల్గొని మాట్లాడారు. 1960 డిసెంబర్ 8న వాంకీడి మండలం లో మొదటిసారి దీక్ష ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని జేత్వాన్ బుద్ధ విహారాలో ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.భగవాన్ బుద్ధుని తత్వానమూలంగా భారత దేశంలో మనుషులు శిలవంతులుగా మరినారని,భిన్నత్వంలో ఏకత్వం తయారైందనీ వారు అన్నారు.ప్రతి ఒక్కరూ కర్తవ్యం తో మెగులుతే శాంతితో జీవనం సార్థకం అవుతుందని వారు అన్నారు. దేశంలో పెరిగిపోతున్న స్వార్థం వల్ల అశాంతి పెరిగిందని,దయాగుణం అలవర్చు కోవడం వల్ల శాంతి విరాజిల్లుతుంది వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రలోని రాజుర పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు రాజుజీవన్,నాగోరావు పెడ్వకార్,విలకబాయి ఉప్రే,మండల బౌద్ధ మహా సభ అధ్యక్షులు జైరాం,జిల్లా నాయకులు విజయ్ ఉప్రె, తిరుపతి,నినేష్,శ్యామ్ రావు,మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం సునీల్ ,విలాస్,రాజేంద్ర ప్రసాద్,హంస రాజ్, జయంత్ కుమార్, విఠల్, రాజేశ్వర్, పాండు, అరుణ్, సందీప్, ప్రతాప్, ఇంద్రజిత్,శివాజీ,ప్రశాంత్,మహిళ మండలి సభ్యులు,మండల యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ...



**బెజ్జూర్ డిసెంబర్ 8( ప్రజా జ్యోతి):** బెజ్జూరు మండలంలోని లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం బిజెపి నాయకులు మాజీ జెడ్పిటిసి పాల్వాయి సుధాకర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని చికిత్స తీసుకోని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దారులకు మంజూరైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నేరుగా అందజేయాలని గౌరవ శ్రీ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షులు మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, జాడి దిగంబర్, వస్సీ ఉల్లా ఖాన్, రాజారాం, నారాయణ ,బాపు ,మల్లేష్, రాకేష్ ,బాపు, రమేష్ ,శ్రీనివాస్, తిరుపతి గౌడ్, దిలీప్ , బిక్షపతి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ అద్వర్యంలో 300 వారాలు పూర్తి అయిన సందర్భంగా అన్నదానం



**బెల్లంపల్లి, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ పేరుచెప్పుకోని గుప్తా దాత సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 300ల వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు ఎస్ కె అబ్బాస్, ఎస్ కె షేఫీ, యం డి ఆన్వర్, ఎస్ కె అఫీజ్, ఎస్ కె రఫీ అమ్మ ఒడి స భ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నేవరం తిరుమల చారి, రంగ సురేష్, మేదరి రవి, సిద్దమల్ల రఘు పాల్గొన్నారు.

# రెండవ నేషనల్ కరాటే చాంపియన్షిప్ పోటీలు

**ప్రజా జ్యోతి న్యూస్ :(కాగజ్ నగన్ రూరల్)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ లో రెండవ నేషనల్ కరాటే చాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ యొక్క ఫోటీల్లో కాగజ్ నగర్ మండల మరియు పరిసర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు గురుకుల, ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యొక్క కరాటే ఫోటిల్లో పాల్గొనే విద్యార్థులకు ముందుగా వారి వారి పాఠశాలల్లో ఉన్న కరాటే మాస్టర్స్ వారి ఆద్వర్యంలో శిక్షణ అందించి అందులో చురుకుగా ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి కాగజ్నగర్ లో నిర్వహించిన నేషనల్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే అన్ని పాఠశాలల విద్యార్థుల ను ప్రతి నలుగురు విద్యార్థులను ఒక టీమ్ గా ఏర్పాటు చేసి పోటిలు జరిపించి అందులో గెలుపొందిన విజేతలకు నలుగురికి మొదటి, రెండవ, మూడోవ, నాల్గోవ విజేతలుగా ఎంపిక చేసి మెడల్స్పాల్గొన్నటువంటి ప్రశంశ పత్రాలు అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో కరాటే నేషనల్ రాష్ట్ర, జిల్లా చాంపియన్స్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్,కరాటే కోచింగ్ మాస్టర్స్,కాగజ్ నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ మరియు పోటీల్లో పాల్గొన్న పాఠశాలల అధ్యాపకులు మరియు విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

# తుడుందెబ్బ, రాయిసెంటర్‌ల ఆధ్వర్యంలో..

నేడే ఇంద్ర వెల్లిలో ఆదివాసి అ స్థిత్వ పోరుగర్జన



**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల పోరుగడ్డ ఇంద్రవెల్లి లో సోమవారం (నేడు )సమయం 12, గంటలకు ఆదివాసీ అస్తిత్వ పో రు గర్జన సభ నిర్వహించను న్నారు. తుడుందెబ్బ, రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంద్రవెల్లి లోని రగల్ జెండా వద్ద ఈ నిర్వహిం చ నున్నట్లు ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర నాయకులు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భార త రాజ్యాంగంలో పొందుపరి చిన ఆదివాసి చట్టాలు, హక్కు లు, జీవోలు, అన్నీ కూడా కాల రాస్తూ ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలపై, ఆదివాసు లపై చేస్తున్న దాడులను తిప్పి కొడుతూ ఆదివాసీల అస్తిత్వా న్ని కాపాడుకునే సందర్భంగా డిసెంబర్ 9 న గ్రామ గ్రామాన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జెండాలు ఎగురవేసి ఇంద్రవెల్లి రగల్ జెండా వద్ద ఆదివాసి అ స్తిత్వ పోరు గర్జన సభ నిర్వహించడం జరుగుతుందని వా రు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ ఆదివాసి అస్తిత్వ పోరు గర్జ న సభకు హాజరై విజయవం తం చేయాలని కోరారు. చట్ట బద్ధత లేని లంబా డాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాల ని, గత తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం 11, కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతూ గత సంవ త్సరం ఫిబ్రవరి 9 న చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయా లని, ఐదవ షెడ్యూల్ ప్రాంతం లో 100,%, విద్య, ఉద్యోగ, వై ద్య, ఉపాధి అవకాశాలు ఆది వాసులకే కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాం తాల్లో స్థానిక సంస్థల ఎన్నికల లో 100,% రిజర్వేషన్స్ ఆది వాసీలకే కేటాయించాలని, ఆ దివాసులు సాగు చేసుకుంటు న్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు.జై నూర్ సంఘటనతో పాటు తె లంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆది వాసులపై పెట్టిన అక్రమ కేసుల ను ఎత్తివేయాలని, మెస్రం నీ లా బాయికి, నీలాబాయి కుటుంబానికి ప్రభుత్వమే ఆదు కోవాలని వారు డిమాండ్ చేశా రు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ వే సి ఆదివాసి యువతీ యువకు ల చేతనే ఉద్యోగ నియమకా లు చేపట్టాలని, 1/59, 1/70, పిసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసు కొని నివసిస్తున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేసి నీరు, కరెంటు, వి ద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని,ఎలాంటి షరతులు లే కుండా రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో జిఓ నం, 317ను రద్దు చే యా లని, 13, నాన్ ఏజెన్సీ గ్రామా లను ఏజెన్సీ గ్రా మాలుగా గు ర్తించాలని కోరారు.

# విద్యా గురు కులాలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం



షేక్ ఫరీద్ బిఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి)** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న బృహ త్ సంకల్పంతో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రారంభించిన గురుకులాలను నిర్వీర్యం చేసే లా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై నిర్లక్ష్యపు ధోర ణి అవలం బిస్తోందని బిఆర్ ఎస్ వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ ఫరేజ్ ఆరోపించారు. పట్ట ణంలోని బీఆర్ ఎస్ పార్టీ కా ర్యాలయంలో ఆదివారం ఏర్పా టు చేసిన మీడియా సమావే శంలో ఆయన పాల్గొని ప్రభు త్వ విధానాలను తీవ్రంగా ఖం డించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ వి రాష్ట్ర జనరల్ సెక్రె టరీ షేక్ ఫరేజ్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ విద్యా సంస్థ ల్లో వరసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రతి గురుకులాల్లో తక్షణమే మెడికల్ క్యాంపులను ఏర్పా టు చేయడంతో పాటు విద్యార్థుల సంరక్షణ పై రాష్ట్ర ప్రభు త్వం బాధ్యత తీసుకోవాల్సి ఉందన్నారు. గురుకులాలకు మంత్రిత్వ శాఖను కేటా యించాలన్నారు. విద్యాశాఖకు సై తం మంత్రిని కేటా యించాలని, అధికారులు ప్రతి రోజు ఒక రి చొప్పున గురుకులాల్లో ని ద్రించాలని పేర్కొన్నారు. పెం డింగ్ లో ఉన్న కాస్మోటిక్ బిల్లు లు, ఎగ్ బిల్లులను వెంటనే వి డుదల చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తో వి ద్యార్థులు అంటూ వ్యాధుల బారిన పడటమే కాకుండా వె యిట్ లాస్ సమస్యలు ఎదు ర్కొంటున్నారన్నారు. వి ద్యార్థు ల తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ఇండ్లలో పిల్లల పట్ల మానసిక క్షోభ ఎదుర్కో వాల్సి వస్తుందని వారికి భద్రత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభు త్వం పూర్తిగా విఫలం చెందిం దన్నారు. అన్ని విద్యార్థి సం ఘాల నేతలు గురుకులాలను సందర్శించేందుకు అనుమతి ఇవ్వాలని, అక్కడి గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టి కి తీసుకెళ్తే వాటిని పరిష్కరిం చే వీలు ఉంటుందనితెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతుల క ల్పనకు ప్రభుత్వం వెంటనే దృ ష్టి సారించాలని డిమాండ్ చే శారు. విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారమ య్యేం త వరకు విద్యార్థుల పక్షాన ని లబడి పోరాడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బు ట్టి శివకుమార్, వాగ్మారే ప్రశాం త్, జెంగిలి ప్రశాంత్, సోయబ్, సలీమ్, ఆలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ కొట్నక్ తిరుపతి




**బెజ్జూరు డిసెంబర్ 8(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని యస్.వి ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న .గిరిజన సంక్షేమ శాఖ చైర్మెన్ కొట్నాక్ తిరుపతి , ఎమ్మెల్సీ దండేవిఠల్ .డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ శ్రీ దండే విఠల్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సరైన పాలన అందుతుంది.రాష్ట్రంలో అట్టహాసంగా ఏడది పూర్తి విజయోత్సవాలు జరుగుతున్నాయి అన్నారు.నిరుపేదల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం ప్రతిక్షణం కృషి చేస్తున్నది. ఎడది ప్రజా పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు అని ఆయన అన్నారు.త్వరలోనే నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది. అర్హులను గుర్తించటానికి జిల్లా పాలనాధిరి సారథ్యం లో సర్వే జరుగుతుంది .రైతులకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.సంక్రాంతి తరవాత రైతులకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రజా ప్రభుత్వంలో శస్త్ర చికిత్సల కోసం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం చెల్లిస్తుంది అని మహిళలకు ఉచిత బస్ ప్రయాణం.రూ.500 కి గ్యాస్ సిలెండర్.200 యూనిట్ ఉచిత విద్యుత్, సన్నం వడ్లు కింటకు 500 బొనస్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుంది.ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించటం జరిగింది. డీఎస్సి ద్వారా కొత్త టీచర్లు వచ్చారు.విద్యార్థులకు మెస్ చార్జీలు పెరిగాయి.కాస్మెటిక్ చార్జీలు పెరిగాయని దీంతో మెరుగైన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుంది అన్నారు. కాంగ్రెష్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో.మాజి జడ్పిచేర్మేన్ సిగడాం గణపతి. కాంగ్రెష్ పార్టి డిసిసి నాయకులు అర్షద్ హుస్సేన్.మాజి జెడ్పీటీసీ పద్రం పుష్పాలత.డుబ్బుల నానయ్య.సహకార సంఘం చైర్మన్ కుర్షింగ ఓం ప్రకాష్.సహకార సంఘం డైరెక్టర్ రాచకోండ శ్రీవర్దన్.నాయకులుకోంఢ్ర జగ్గగౌడ్.నాహిర్ ఆలీ. సామలరాజన్న.రంగు సురేష్ గౌడ్. కోడ్ప శంకర్ .విశ్వేశ్వర్ .ఉమ్మడి లింగయ్య.తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్



* వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికయిన వెంటనే సమస్యల పై దృష్టి
* డైనమిక్ ఎమ్మెల్యే అధ్యక్షతన సేవలందించేందుకు ఎన్నుకున్న యువతకి ధన్యవాదాలు తెలిపిన వైస్ ప్రెసిడెంట్

**బెల్లంపల్లి, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి)** ఇటీవలే జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ లో చెన్నూర్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా మొహమ్మద్ ఇలియాజుద్దీన్ ని పార్టీ అధిష్టానం తీర్మానించగా చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మంచిర్యాలలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన అనంతరం వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకబడ్డ మొహమ్మద్ ఇలియాజ్ గారికి గౌరవ ఎమ్మెల్యే స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఇటువంటి డైనమిక్ ఎమ్మెల్యే అధ్యక్షతన ప్రజలు మరియు యువతకి సేవలందించేందుకు ఎన్నుకున్న యువతకి ధన్యవాదాలు తెలిపారు.ఇందారం మరియు జైపూర్ శివారులోని ఖబ్రస్థాన్ (గ్రేవ్ యార్డ్స్)కి కాంపౌండ్ వాల్స్ మరి యు సెంట్రల్ లైట్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరగా, ఎన్నికయిన వెంటనే ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినందుకు అభినందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అబుహురేరా, శిశిందర్ యాదవ్, సంజయ్ యాదవ్, మీసాల అశోక్ , సందీప్ మరియు తదితర నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నాటి పంచముఖి హనుమాన్ పంతులు

* నేటి ఉపాధ్యాయులు ఘనశ్యా మ్ దేశ్ముఖ్ శర్మ
* మొదటి వేతనం రూ 39100 లు పంచముఖి హనుమాన్ ఆలయ అభివృద్ధికి విరాళం

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8,( ప్రజా జ్యోతి)** అదిలాబాద్ పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణవాడకు చెందిన గన్ షామ్ దేశ్ముఖ్ శర్మ గత పది సంవత్సరాలు గా ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయంలో గు డి పూజారి (పంతులు)గా వి ధులు నిర్వహిస్తూనే మరోవైపు టిటిసి పూర్తి చేసి గత అక్టోబర్ నెలలో ప్రభుత్వం నిర్వహించి న డిఎస్సీ లో ఆయన ఉపా ధ్యాయుడు (బడిపంతులు)గా ఎంపికై భీంపూర్ మండలంలో ని రాజులవాడి గ్రామంలో ఉ న్న ప్రభుత్వ పాఠశాలలో ఉపా ద్యాయ వృత్తిలో చేరారు. ఉపా ధ్యాయ వృత్తిలో చేరినఆయన మొదటి నెల వేతనం గ్రాస్ సా లరీ తో సహా గుడి పంతులుగా పనిచేసిన పంచముఖి హ నుమాన్ ఆలయం అభివృద్ధి కి రూ. 39100. చెక్ రూపంలో దంపతులతో కలిసి అందజేశారు. పంచముఖి హనుమాన్ ఆలయంలో ఘన శామ్ శర్మ దేశ్ముఖ్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన విరాళం పంచముఖి హనుమా న్ పై ఉన్న భక్తి దయ అభిమానం చాటుకున్నారు. నాటి గుడి పంతులుగా నేటి ఉపాధ్యాయుడిగా తన వేతనాన్ని పంచ ముఖి హనుమాన్ దేవాలయం అభివృద్ధికి ఇవ్వడం పంచ ము ఖి హనుమాన్ ఆంజనేయ స్వా మి తనకిచ్చిన గొప్ప అదృష్టం గా భావిస్తానని ఘన శ్యామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ నగర్ కాలనీ వాసులు పంచముఖి హనుమాన్ ఆల య కమిటీ సభ్యులు ఘన శ్యామ్ శర్మ దేశ్ముఖ్ దంపతులకు, ఆలయ కమిటీ సభ్యు ల తర పున శాలువాతో ఘణంగా స న్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఘన శ్యామ్ శర్మ సంజయ్ నగర్ లోని పం చముఖి హనుమాన్ దేవాల యం అభివృద్ధి కావడంలో విశే ష కృషి చేశారని, ప్రతి రోజు ని యమనిష్టలతో పంచముఖి హ నుమాన్ దేవాలయంలో సమ యాను సారంగా సమయ స్ఫూర్తితో దేవాలయంలో నిర్వ హించే సర్వ పూజా కార్యక్రమా లు నిర్వహించే వారని, వారి సే వలకు, భక్తికి విశేషంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారని, ఆ పంచముఖి ఆంజనేయ స్వామి దయవల్ల ఆయన మ రింత ఉన్నత స్థాయికి ఎదగాల ని కాలనీవాసులు పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు కోరారు. పంచముఖి హనుమాన్ ఆంజనేయ కటాక్ష ము ఆ దంపతుల పై ఉండాల ని ఆ భగవంతుడు వారికి ఎల్ల వేళలా అండగా ఉండాలని అష్టైశ్వర్యాలతో సుఖశాంతు లతో వర్ధిల్లాలని, క్షేమంగా ఉం డాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పంచముఖి హనుమా న్ దేవాలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ నాయకులకు సన్మానం



**నార్నూర్ డిసెంబర్ 08(ప్రజా జ్యోతి )** ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యుత కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులను సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, మండల అధ్యక్షులు దేవ్ రావ్ లోఖండే శాలువాతో సన్మానించారు. కోలాట్కర్ పరమేశ్వర్, నసీర్,మహమ్మద్, ముబషీర్ లను సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, డైరెక్టర్ దుర్గే కాంతారావు, రాథోడ్ దత్తరాం, షేక్ అహ్మద్, షేక్ దస్తగిరి, కరీం ఖాన్,హసన్ ఖాన్, షేక్ సత్తార్, జాకీరుల్లా ఖాన్, మహమ్మద్ కురేసి, మన్సూర్ ఖాన్, నరహరి, షేక్ హుస్సేన్, జాదవ్ కైలాస్, దిగంబర్, జాకీర్, మైను, జావిద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక మార్గంతో ప్రశాంతత

ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ బెల్లూరి లో అయ్యప్ప మహా అన్నదానం



**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి)** ఆధ్యాత్మిక మార్గంలో పయని స్తూ ప్రశాంత జీవనం గడపాల ని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రే మేందర్ అన్నారు. బెల్లూరి అ య్యప్ప స్వామి ఆలయాన్ని ఆది వారం ఆయన దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అ య్యప్ప దీక్షదారుల నేతృత్వం లో జరుగుతున్న ప్రత్యేక పూజ ల్లో చైర్మన్ పాలు పంచు కున్నా రు. ముందుగా ఆయనకు ఆల య కమిటి సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంత రం అయ్యప్ప స్వామిని దర్శిం చుకుని వేద పండితుల ఆశీ ర్వచనాలను స్వీకరించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన మహాన్నదన కార్యక్రమంలో పా ల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ నిబంధన ప్రకారం తన ప్లేటు తానే కడుక్కోవడం స్థా నికులు సంతోషం వ్యక్తం చేశా రు. 41 రోజుల పాటు స్వాము లు నియమ నిష్టలతో దీక్షలను ఆచరిస్తారని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రే మేందర్ అన్నారు. భక్తి భావనతో స్వామివారిని కోలుస్తారని, అయ్యప్ప కృపతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాం క్షించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**నిర్మల్ టౌన్ డిసెంబర్,8(ప్రజాజ్యోతి)** సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఒకవేళ డిసెంబర్ 9 లోపు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష రాష్ట్ర సంఘ సభ్యులను పిలిచి ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరిస్తున్నాము లేదా పే స్కేల్ అమలు చేస్తున్నాము అని వ్యక్తం చేసే వరకు ఈ శాంతియుత నిరాహార దీక్షలు కొనసాగుతాయని ప్రతి జిల్లా తరపున ఆవేదనను వ్యక్తం చేస్తున్నాము, ప్రభుత్వం చర్చలకు పిలిచి అందరికీ న్యాయం చేయాలని కోరారు.నిర్మల్ జిల్లా ఉపాద్యాయ సంఘం జిల్లా పిఆర్టియు తెలంగాణా సంఘం జిల్లా కార్యదర్శులు చక్రాల హరిప్రసాద్, సోన్, నిర్మల్ రూరల్ మండలాల అధ్యక్షులు రాందాస్, వేణుగోపాల్, నర్సయ్య హజరు కావడం జరిగిందీ.జిల్లా పిఆర్టియు తెలంగాణా సంఘం కార్యదర్శి చక్రాల హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట, జిల్లా సంఘం మీ శాంతియుత రిలే నిరాహారదీక్ష కు సంపూర్ణ మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.నిన్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ కలిసి విద్యారంగా సమస్యలో భాగంగా విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వెంటనే ఉద్యోగులందరికి బేసిక్ పే వర్తించేటట్లుచేసి, సీఎం గారు సమస్యను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని జిల్లా సంఘాల వారు తెలిపారు.ఈకార్యక్రమంలో నిర్మల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పాల్గొన్నారు.